తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ | మంగళవారం-14- అక్టోబర్ 2025 | సంపుటి : 3 | సంచిక : 137 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# పేద విద్యార్థుల భవిష్యత్తుపై సీఎం ఫోకస్

- హాస్టళ్లకు 60 కోట్ల కేటాయింపు..
- విద్యార్థుల సౌకర్యాలపై సీఎం రేవంత్ దృష్టి
- హాస్టళ్లకు నిధుల వెల్లువ.. విద్యార్థుల్లో నూతన ఆశలు
- సాంకేతిక పర్యవేక్షణతో పారదర్శకతకు బాట
- మార్పు కోసం దృఢసంకల్పం



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల వసతి గృహాల అత్యవసర అవసరాల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 60 కోట్ల రూపాయలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హాస్టళ్లలో డైట్ ఛార్జీలు, తాత్కాలిక సిబ్బందికి జీతాలు, మోటార్ల మరమ్మతులు, తక్షణ పరిష్కారం కావాల్సిన ఇతర పనులకు ఈ నిధులు వినియోగించే వీలుందనుంది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత శాఖల సీనియర్ అధికారులకు స్వయంగా అందజేశారు. సచివాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో హాస్టళ్ల పరిస్థితులపై సీఎం ప్రత్యేకంగా చర్చించారు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థులు, బోధన సిబ్బంది ముఖ గుర్తింపు వ్యవస్థ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల నమోదు నుంచి, ఆహారం నాణ్యత వరకు ప్రతిదీ డేటా ఆధారంగా ఉండాలని ఆదేశించారు. "విద్యార్థులకు అందుతున్న పోషకాహారం ఎంత కేలరీలు ఇస్తోంది, అది ప్రామాణిక ప్రమాణాలకు సరిపోతుందా?" అనే అంశంపై ఖచ్చితమైన పర్యవేక్షణ అవసరమని సీఎం అన్నారు హాస్టల్ యూనిఫాంలు, పుస్తకాలు సమయానికి అందాల్సిందిగా అధికారులను హెచ్చరించారు. హాస్టళ్లలోని అన్ని సదుపాయాల వివరాలు, మరమ్మతులు, నిర్వహణ చర్యలను రియల్‌టైమ్‌గా డాష్‌బోర్డ్‌లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలు,

మిగతా 2లో




## మేడారం జాతరకు రూపురేఖలు మారుతున్నాయి

### రూ.251 కోట్లతో శాశ్వత అభివృద్ధి పనులకు శ్రీకారం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

అశేష భక్తులు ఆరాధించే వన దేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ప్రాంగణం రూపురేఖలను మార్చే విధంగా భారీ స్థాయిలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ మహాజాతరను కేవలం సీజనల్ ఈవెంట్‌గా కాకుండా శాశ్వత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ క్రమంలో మొత్తం రూ.251 కోట్ల నిధులతో రోడ్లు, పార్కింగ్‌లు, తాగునీటి సౌకర్యాలు, ఘాట్‌లు, శుచీకరణ నిర్మాణాలు, యాత్రికులకు శాశ్వత వసతి గృహాలు వంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. ములుగు జిల్లా మేడారం ప్రాంతంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ బలరాం నాయక్, కలెక్టర్, ఎస్పీ, ఆలయ పురోహితులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతర ప్రాంగణానికి చేసిన పర్యటన అనంతరం తొలిదశలో 101 కోట్ల మంజూరు కాగా, గతంలో ఆమోదించిన 150 కోట్లతో కలిపి మొత్తం నిధులను దశలవారీగా వినియోగించనున్నారు. ఇప్పటికే 71 కోట్లకు పైగా పనులకు టెండర్లు పిలవబడగా, వచ్చే 50 రోజుల్లో అన్ని పనులు వ్యవస్థబద్ధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు జారీ అయ్యాయి.

మిగతా 2లో



## పేదల జీవనోపాధి కోసం తెలంగాణ సమ్మిళిత కార్యక్రమం

### మంత్రి సీతక్కను కలిసిన ప్రతినిధులు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్‌లోని సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను బ్రాక్ ప్రతినిధుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ సమ్మిళిత జీవనోపాది కార్యక్రమం అమలుపై వివరాలు అందించింది. రాష్ట్రంలో అత్యంత పేద, వెనుకబడిన వర్గాల జీవితాలను ముందుకు తీసుకెళ్లడం కోసం ఈ కార్యక్రమాన్ని సెర్ప్ సహకారంతో అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 3,554 అత్యంత పేద కుటుంబాలను గుర్తించామని, వీరిలో ఆదివాసీలు, జోగినీలు వంటి సామాజికంగా వెనుకబడిన వర్గాలు ఉన్నాయని నివేదికలో వివరించారు. ఎంపికైన మండల మహిళా సమాఖ్యల ద్వారా 108 మంది నిపుణులను నియమించి, లబ్ధిదారులకు శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు అవసరమైన నైపుణ్యాలు నేర్పించి, ప్రోత్సాహకాలు,

మిగతా 2లో

## కిడ్నీ మార్పిడి సేవలకు గౌరవం

- దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధుల ప్రావీణ్య కేంద్రం ప్రారంభం
- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరు
- ప్రాణాలను కాపాడే సేవల ప్రాధాన్యం – గవర్నర్ వ్యాఖ్యలు
- కిడ్నీ మార్పిడి విజయాలతో అనేక కుటుంబాలకు కొత్త జీవితం
- రోగుల కుటుంబ సభ్యులు, వైద్యుల సమక్షంలో కార్యక్రమం
- 300 మందికి పైగా రోగులు కొత్త జీవితం పొందిన ఉదాహరణ
- ప్రజల్లో అవగాహన పెంపుదలపై గవర్నర్ సూచనలు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద ఆసుపత్రుల ఆధ్వర్యంలో నిర్వహించిన "300కి పైగా ప్రాణ రక్షక కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల వెనుక ఉన్న వైద్య వీరులకు సత్కారం" కార్యక్రమం మరియు "దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధుల ప్రావీణ్య కేంద్రం" ప్రారంభోత్సవానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, ప్రాణాలను కాపాడే సేవలు అత్యున్నతమైన మానవ సేవలని పేర్కొన్నారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో విజయం సాధించి, అనేక కుటుంబాలకు కొత్త జీవితాన్ని అందించిన యశోద ఆసుపత్రి వైద్య బృందం సేవలను ప్రశంసించారు. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నాణ్యమైన చికిత్స, ఆధునిక సదుపాయాలను

మిగతా 2లో



## జూబ్లీహిల్స్‌లో చోరీ ఓట్ల స్కాం

### కాంగ్రెస్‌పై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తప్పుడు పద్ధతులతో గెలవాలని చూస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ ఓటు చోరీ గురించి మాట్లాడుతుంటే, ఇక్కడ మాత్రం కాంగ్రెస్ పార్టీ చోరీ ఓట్లతో విజయం దక్కించుకునేందుకు అనైతిక మార్గాలను అనుసరిస్తోందని ఆరోపించారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో భారీగా డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్లు నమోదయ్యాయని,

మిగతా 2లో

## కేంద్రం నుంచి భారీ నిధుల ఆమోదం

- ముఖ్య ప్రాజెక్టులకు భారీ కేటాయింపులు
- రవాణా రంగానికి కొత్త శకం ప్రారంభం



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు కేటాయించింది. హ్యామ్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 431 కిలోమీటర్ల కొత్త జాతీయ రహదారుల నిర్మాణానికి ఆమోదం లభించింది. మొత్తం ఇరవై ఐదు వేల ఆరు వందల అరవై ఒక కోట్లు వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు. కేంద్రం నలభై శాతం, నిర్మాణ సంస్థలు అరవై శాతం వ్యయం భరించనున్నాయి. దేశ వ్యాప్తంగా వంద ఇరవై నాలుగు జాతీయ రహదారి ప్రాజెక్టులకు అనుమతులు లభించగా, అందులో తెలంగాణకు ఐదు ప్రధాన మార్గాలు లభించడం రాష్ట్రానికి గర్వకారణంగా మారింది. అర్మూర్ నుంచి జగిత్యాల, జగిత్యాల నుంచి మంచిర్యాల్ వరకు నాలుగు లేన్లుగా విస్తరణ చేపట్టనున్నారు. జగిత్యాల నుంచి కరీంనగర్ మార్గం కూడా ఈ జాబితాలోనే ఉంది. అదనంగా మహబూబ్ నగర్ నుంచి రాయచూర్ దిశగా సాగుతున్న రహదారికి కూడా నిధులు కేటాయించారు.

**ముఖ్య ప్రాజెక్టులకు భారీ కేటాయింపులు**

హైదరాబాద్ ప్రాంతీయ వలయ రహదారి నిర్మాణానికి పదిహేను వేల ఆరు వందల ఇరవై ఏడు కోట్లు కేటాయించారు.

మిగతా 8లో



## పూరన్ కుమార్ కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ

న్యూఢిల్లీ: , (తెలంగాణ ముచ్చట్లు)

చండీఘడ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం పరామర్శించారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్, కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడిరచారు

మిగతా 2లో

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెప్పాల్సిన సమయం

- హరీశ్‌రావు మాటల్లో ఆగ్రహం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రేవంత్‌రెడ్డికి గట్టి దెబ్బ తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఏడున్నర వందల రోజులు దాటినా ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదని ఆయన మండిపడ్డారు. ప్రజలను మోసం చేసిన ఈ ప్రభుత్వానికి ఇప్పుడు ప్రజాభిప్రాయం ఎలా ఉంటుందో చూపించేది ఈ ఉప ఎన్నికేనని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌కు మాత్రమే కాకుండా యావత్ తెలంగాణ దృష్టి ఈ ఉప ఎన్నికపై ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు.



రాష్ట్రం అవినీతి చీకటిలోకి నెట్టారు : హరీశ్‌రావు ఆరోపణలు

రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అవినీతి వ్యవస్థీకృతంగా పెరిగిందని హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. ఒకప్పుడు కేసీఆర్ పాలనలో

మిగతా 2లో

మంగళవారం-14- అక్టోబర్ 2025

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# పేద విద్యార్థుల భవిష్యత్తుపై సీఎం ఫోకస్





(మొదటి పేజీ తరువాయి)

కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను హాస్టళ్లతో అనుసంధానం చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సేవలు అందేలా వైద్యులు అందుబాటులో ఉండే హాట్‌లైన్ ఏర్పాటు చేయాలని కూడా సీఎం ఆదేశించారు. అంతోటే ఆగకుండా, భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలకు హాస్టల్ విద్యార్థులు సిద్ధం కాగలిగేలా ఎడ్‌టెక్ సహకారం తీసుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలు, ప్రభుత్వ సహకారం సోషల్ మీడియాలో స్పష్టంగా చూపించాలని, ఉద్దేశపూర్వకంగా జరిగే తప్పుడు ప్రచారం అరికట్టాలని సీఎం రేవంత్ అధికారులకు హితవు పలికారు. అవసరమైన యాప్‌లు వెంటనే తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షకు ముందు సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ హాస్టళ్ల ప్రస్తుతం పరిస్థితులపై విస్తృత ప్రజెంటేషన్ అందించారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారులు మరియు ఉన్నతాధికారులు హాజరయ్యారు. మొత్తం మీద రాష్ట్రంలోని వసతి గృహాల వ్యవస్థను సాంకేతికతతో మిళితం చేసి పారదర్శకత, బాధ్యతారాహిత్యానికి చెక్ పెట్టే దిశగా సీఎం రేవంత్ తీసుకున్న చర్యగా ఈ నిర్ణయం అభివర్ణించబడుతోంది. ముఖ్యంగా హాస్టళ్లలో ఉన్న విద్యార్థుల జీవన ప్రమాణాలు మెరుగుపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విద్యార్థుల్లో నమ్మకాన్ని పెంచుతోంది. ఇప్పటి వరకు నిధుల కొరత వల్ల నిల్వబడ్డ పనులు, డైట్ ఛార్జీల చెల్లింపులు, వైద్య శిబిరాల నిర్వహణ వంటి అంశాలకు ఈ నిధులు మేలుకలిగే అవకాశం ఉంది. ముఖ్యంగా గ్రామీణ, పల్లెటూర్ల నుంచి వచ్చే పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సీఎం రేవంత్ తీసుకున్న ఈ చర్య పౌరసమాజం నుంచి ప్రశంసలు అందుకుంటోంది. హాస్టళ్ల నిర్వహణలో సాంకేతిక పర్యవేక్షణ ప్రవేశపెట్టి పారదర్శకతను తీసుకురావాలని ప్రభుత్వం ప్రణాళిక చేసింది. విద్యార్థుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకునే యాప్ రూపకల్పన, ఆరోగ్య సేవల కోసం ప్రత్యేక హాట్‌లైన్, ఎప్పటికప్పుడు మానిటరింగ్ కోసం డాష్‌బోర్డ్ఇవి అన్నీ అమల్లోకి వచ్చితే రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాల పరిస్థితి పూర్తిగా మారే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం నిధులు విడుదల చేయడం మాత్రమే కాకుండా అమలుపై నేరుగా సీఎం దృష్టి పెట్టడం ఈ కార్యక్రమంపై ప్రభుత్వ గంభీరతను స్పష్టం చేస్తోంది.




## మేడారం జాతరకు రూపురేఖలు మారుతున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు తరలివచ్చే ఈ జాతర ప్రాంగణంలో గతంలో కోటి మందికి పైగా రద్దీ నమోదైంది. ఈసారి ప్రభుత్వం చేపడుతున్న సదుపాయాల విస్తరణతో భక్తుల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గిరిజన మరియు గిరిజనేతర ప్రజల ఆరాధ్య స్థలంగా నిలిచే ఈ పవిత్ర క్షేత్రాన్ని శాశ్వత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని సీతక్క స్పష్టం చేశారు. ''సమ్మక్క సారలమ్మల ఆశీర్వాదంతో మేడారాన్ని దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద గిరిజన జాతర కేంద్రంగా అంతర్జాతీయ పర్యాటక మ్యాప్‌లో నిలబెట్టడం మా లక్ష్యం'' అని ఆమె తెలిపారు.

శాశ్వత ప్రాతిపదికన జరుగుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో రోడ్ల విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. జంపన్న వాగు ప్రాంతంలో భారీగా ఏర్పడే రద్దీని దృష్టిలో పెట్టుకుని కొత్త బైపాస్ మార్గాలు, పార్కింగ్ జోన్లు, అత్యవసర సేవల కోసం ప్రత్యేక రక్షణ దళాల స్టేషన్లను ఏర్పాటు చేయాలని అధికారులు సిద్ధమవుతున్నారు. భక్తులు వర్షాకాలంలో ఎదుర్కొనే సమస్యలను నివారించేందుకు నీటి పారుదల కాల్వలు, శుద్ధి చేసిన తాగునీటి సరఫరా కేంద్రాలు, మొబైల్ వైద్య శిబిరాల ఏర్పాటుకు కూడా ప్రత్యేక బడ్జెట్ కేటాయించారు. ఇవన్నీ కాకుండా యాత్రికుల భద్రత, నియంత్రణ కోసం సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దివ్య దర్శనం పొందేందుకు ప్రత్యేక మార్గదర్శక కేంద్రాలు, సమాచారం బోర్డులు, డిజిటల్ హెల్ప్‌డెస్క్‌లు అందుబాటులోకి రానున్నాయి. మేడారం జాతర కేవలం ఒక వార్షిక ఉత్సవంగా కాకుండా సాంస్కృతిక గిరిజన గుర్తింపుకు ప్రతీకగా నిలిచేలా ప్రభుత్వం కృషి చేస్తోంది.

## కిడ్నీ మార్పిడి సేవలకు గౌరవం

(మొదటి పేజీ తరువాయి)



అందించే దిశగా యశోద ఆసుపత్రి ముందడుగు వేస్తోందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి ప్రతినిధులు, రోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. యశోద ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ, ఇప్పటివరకు నిర్వహించిన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల ద్వారా 300 మందికి పైగా రోగులు కొత్త జీవితం పొందారని, ఇది వైద్య సిబ్బంది కృషికి నిదర్శనం అని తెలిపారు. అత్యాధునిక పరికరాలు, నిపుణులైన వైద్య సిబ్బంది సమన్వయంతో రోగులు త్వరగా కోలుకునే విధంగా సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మూత్రపిండ వ్యాధులు దేశంలో వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, సమయానికి గుర్తింపు, సరైన చికిత్స, వైద్యుల పర్యవేక్షణ అత్యవసరమని గవర్నర్ సూచించారు. ప్రజల్లో అవగాహన పెరిగితే మరెన్నో ప్రాణాలను కాపాడవచ్చని, యశోద ఆసుపత్రి వంటి వైద్య సంస్థలు ముందుండి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.



## పేదల జీవనోపాధి కోసం తెలంగాణ సమ్మిళిత కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

సౌకర్య పూర్వక రుణాలు, ప్రభుత్వ రాయితీలు అందించి, వారిని స్వయం ఉపాధి పొందే స్థాయికి చేర్చడమే ముఖ్య లక్ష్యమని ప్రతినిధులు తెలిపారు. దీర్ఘకాలికంగా ఆదాయం వచ్చే మార్గాలను కల్పించి ఈ కుటుంబాలు ఆర్థికంగా స్వాభిమానం కలిగిన స్థితికి చేరుకోవాలని ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భేటీలో ప్రధాన ప్రతినిధులతో పాటు సెర్ప్ అధికారి దివ్యా దేవరాజన్ మంత్రి సీతక్కతో కలిసి సమావేశంలో పాల్గొని కార్యక్రమం పురోగతిని సమీక్షించారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెప్పాల్సిన సమయం

(మొదటి పేజీ తరువాయి)



పెట్టుబడిదారుల స్వర్గధామంగా ఎదిగిన తెలంగాణ, ఇప్పుడు లంచాల కోసమే పేరొందుతోందని దుయ్యబట్టారు. బిల్డింగ్ పర్మిషన్లకు స్క్వేర్ ఫీటుకు డబ్బులు, ఫైనాన్స్ బిల్లులు పాస్ కావాలంటే శాతం కమీషన్లు, భూముల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున లంచాలు ఇవన్నీ ప్రభుత్వమే నడిపిస్తున్న అవినీతి వ్యవస్థలో భాగమయ్యాయని హరీశ్‌రావు ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణ ఎలా ఉండాలో చూపించాడని, రేవంత్ రాష్ట్రం ఎలా నాశనం అవుతుందో చూపిస్తున్నాడని వ్యాఖ్యానించారు.

ప్రజల జీవనానికి ముట్టడిగా మారిన కాంగ్రెస్ విధానాలు

ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు ప్రారంభించిన బస్తీ దవాఖానలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. వైద్య సిబ్బంది జీతాలు ఆరు నెలలుగా ఇవ్వకపోవడంతో సేవలు దెబ్బతిన్నాయని, పేదలకు అవసరమైన మందులు కూడా లభించడం లేదన్నారు. నీళ్ల బిల్లులు కూడా భారీగా వసూలు చేస్తున్నారని, కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు 20 వేల లీటర్ల వరకు బిల్లు లేకుండా సదుపాయం ఉండేదని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం పేదలపై భారాలు మోపడం తప్ప ఏ ఒక్క ప్రజా హితం జరగలేదని విమర్శించారు. జూబ్లీహిల్స్‌ను కేవలం ఒక నియోజకవర్గంగా చూడకూడదని, ఇది పేదల ఇళ్ల కోసం పోరాడుతున్న వారి గళమని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చి, పెద్దల ఇండ్లను వదిలిపెడుతున్నారని ప్రజలలో ఆగ్రహం పెరుగుతోందన్నారు. కాంగ్రెస్ గెలిస్తే బుల్డోజర్లు మళ్లీ పేదల గడపల వద్దకు వస్తాయని హెచ్చరిస్తూ, మాగంటి సునీతను గెలిపించడం అంటే పేదల గెలుపు, హైడ్రా బాధితుల గెలుపు, పింఛన్లు రాని వృద్ధుల గెలుపు, నిరుద్యోగుల గెలుపు అని స్పష్టం చేశారు. ప్రజలు ఈసారి సరైన సందేశాన్ని రేవంత్‌రెడ్డికి ఇవ్వాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## పూరన్ కుమార్ కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)



ఉపముఖ్యమంత్రి. సీఎం రేవంత్ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని.. పూరన్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారని ఈ సందర్భండి భట్టి విక్రమార్క తెలిపారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను పరామర్శించడానికి వచ్చిన హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో డిప్యూటీ సీఎం విక్రమార్క మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. పూరన్ కుమార్ అత్యంత ప్రతిభావంతుడని.. ప్రసిద్ధి గాంచిన ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పట్టభద్రుడని.. ఐఐఎం అహ్మదాబాదులో చదివిన గొప్ప మేధావి అని కొనియాడారు డిప్యూటీ సీఎం. ఉన్నతాధికారుల కుల వివక్ష, వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకోవడం.. చాలా తీవ్రమైన అంశమన్నారు. పూరన్ కుమార్ సూసైడ్ నోట్ డైయింగ్ డిక్లరేషన్‌గా భావించాలని కోరారు. ఈ ఘటన జరిగి ఇన్ని రోజులు అయినా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. వృద్ధ తల్లిదండ్రులను, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న పూరన్ కుమార్ కుటుంబానికి రక్షణ కల్పించి ఆదుకోవాలని హర్యానా ప్రభుత్వాన్ని, చండీఘర్ పోలీసులను డిమాండ్ చేశారు. కపూర్ అనే అధికారి దళిత వ్యతిరేకి అని తెలిసి కూడా బీజేపీ ప్రభుత్వం అతన్ని డీజీపీని చేసిందని.. ఈ ప్రభుత్వం ఇన్నేళ్ల స్వతంత్ర భారతదేశంలో డెత్ బెడ్ మీద ఉండి కూడా న్యాయం కోసం ప్రాధేయపడడం దురదృష్టం అంటూ భట్టి వ్యాఖ్యలు చేశారు. అత్యంత పిన్న వయసులోనే ప్రెసిడెంట్ అవార్డు గ్రహీత పూరన్ కుమార్ అని అన్నారు. అతని చివరి డెత్ లెటర్ ఆధారంగా సంబంధిత అధికారుల మీద చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. హర్యానా, చండీగఢ్ ప్రభుత్వాలు బీజేపీ పాలనలో ఉన్నాయని.. సీఎం రాజ్యాంగాన్ని పరిరక్షించాలన్నారు. తాము చట్టాన్ని ధిక్కరించే పని అడగడం లేదని.. బాధ్యత గల ప్రభుత్వాలు చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని అడుగుతున్నామన్నారు. తెలంగాణ సీఎం రేవంత్.. పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



## జూబ్లీహిల్స్‌లో చోరీ ఓట్ల స్కాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ అవకతవకలపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. అనంతరం పార్టీ కీలక నేతలతో కలిసి మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ నేతలు పరిపాలన యంత్రాంగాన్ని రాజకీయ లాభాల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఉప ఎన్నికను ఏ రీతినైనా గెలవాలని కాంగ్రెస్ నేతలు అన్ని రకాల దందాలు చేస్తున్నారని, రాష్ట్ర క్యాబినెట్ మొత్తాన్ని జూబ్లీహిల్స్‌లో క్యాంప్ చేయించి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఒక వైపు తమే నిధుల కేటాయింపులపై ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాసి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ, ఇప్పుడు జూబ్లీహిల్స్‌కు అకస్మాత్తుగా పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు హామీలు ఇస్తున్నారని ప్రజలను మరోసారి మోసం చేసే యత్నంగా పేర్కొన్నారు. ఇలాంటి అవకతవకలకు గట్టి ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందని, ప్రజాస్వామ్య ప్రక్రియను కాలరాసే అలవాటే కాంగ్రెస్ పార్టీ అసలు ముఖమని కేటీఆర్ ముద్ర వేశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఈ ఓటు చోరీ కుట్ర కేవలం ఒక నియోజకవర్గానికి మాత్రమే పరిమితం కాదని, ఇది రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలనే కాంగ్రెస్ పార్టీ వ్యూహానికి భాగమని ఆరోపించారు. ఓటర్ల నిజమైన హక్కులను ?నిగొట్టే ప్రయత్నం ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి చేయడమేనని ఆయన పేర్కొన్నారు. నిజమైన ఓటర్ల ధ్వనిని నకిలీ ఓట్లతో మూయించే ప్రయత్నం చేస్తే బీఆర్ఎస్ మౌనంగా ఉండదని హెచ్చరించారు. జనాభా రిజిస్టర్, ఆధార్, ఓటర్ల జాబితా ఁ ఇవన్నీ ప్రజల ప్రామాణిక సమాచారాన్ని భద్రపరిచే పత్రాలు కావాలిగానీ, సొంత లాభం కోసం మార్పులు చేస్తే అది నేరమని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజల ఓటు శక్తిని లెక్కచేయకుండా, అధికార దుర్వినియోగం చేసి ఎన్నికలను ప్రభావితం చేయాలని చూసే వారిని చట్టం ముందు నిలబెట్టడానికి తాము అన్ని మార్గాల్లో పోరాడతామని తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# అంబేద్కర్ సర్కిల్ వద్ద శుభ్రతా చర్యలు చేపట్టాలి

**మాలమహానాడు కమిటీ తరపున మున్సిపల్ కమిషనర్ నరసింహకు వినతిపత్రం.**

**సత్తుపల్లి, అక్టోబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి పట్టణంలోని భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ పరిసరాలను ప్రతిరోజూ శుభ్రం చేయాలని, ఫౌంటెన్‌ను తిరిగి ప్రారంభించాలని మాలమహానాడు కమిటీ తరపున మున్సిపల్ కమిషనర్ నరసింహకు వినతిపత్రం అందజేశారు.

కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, సర్కిల్ చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోవడం, తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలు, విద్యాసంస్థల బస్సులు ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం వలన రహదారి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. విగ్రహం వెనుక ఉన్న ఫారెస్ట్ విభాగానికి చెందిన ఖాళీ స్థలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధ్యయన కేంద్రం ఏర్పాటు చేయాలని కూడా వారు కోరారు.

వినతిపత్రాన్ని సానుకూలంగా స్వీకరించిన కమిషనర్ నరసింహకు సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాలమహానాడు గౌరవాధ్యక్షుడు కోపెల రత్తయ్య, అధ్యక్షుడు పిల్లి మల్లిఖార్జునరావు, బల్లెం చిరంజీవి, సాలె పవన్, తోటమల్ల అబ్రహాం తదితరులు ఉన్నారు.





# చర్లపల్లి జైలు పునరావాస కార్యక్రమాలు ప్రశంసనీయాలు

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**చర్లపల్లి, అక్టోబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం రోజున చర్లపల్లి ఖైదీల వ్యవసాయ కాలనీ (పిఎసి) మరియు కేంద్ర జైలులను సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జైలు మరియు శిక్షణ సేవల డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్, మంత్రిని స్వాగతించి కార్యక్రమం అంతటా వెంట ఉన్నారు. మంత్రి ముందుగా ఖైదీల వ్యవసాయ కాలనీని సందర్శించి, జైలు శాఖ చేపట్టిన సృజనాత్మక, పునరావాస కార్యక్రమాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అడ్వెంచర్ పార్క్‌ను సందర్శించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఓపెన్ ఎయిర్ జైళ్ల ఖైదీలు మరియు విడుదలైన ఖైదీలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. తదనంతరం మంత్రి ఆర్గానిక్ కూరగాయల తోటలు, పుష్పోత్పత్తి యూనిట్లు, ముఖ్యంగా బంతి పూల తోటను పరిశీలించారు. ఖైదీల స్వయం ఉపాధి, వృత్తి శిక్షణ కార్యక్రమాలను ప్రశంసించారు. డా. సౌమ్య మిశ్రా ఇటీవల ప్రారంభించిన తేనెటీగల పెంపకం కార్యక్రమం గురించి మంత్రికి వివరించారు. అనంతరం బండి సంజయ్ డెయిరీ ఫార్మ్‌ను సందర్శించి, పశుపోషణలో ఖైదీల కృషిని అభినందించారు. అక్కడ జన్మించిన కొత్త దూడకు స్వయంగా “కృష్ణ” అని పేరు పెట్టారు. తరువాత మంత్రి కేంద్ర జైలు, చర్లపల్లిని సందర్శించి, జైళ్లలో అమలు అవుతున్న విద్య, సంక్షేమం, ఆరోగ్య సేవలు, పునరావాస కార్యక్రమాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించారు. బండి సంజయ్ మాట్లాడుతూ, “జైళ్లు ఇప్పుడు శిక్షా కేంద్రాల కంటే విద్యా-ప్రేరణ కేంద్రాలుగా మారుతున్నాయి. ఖైదీలలో సానుకూల మార్పు తెచ్చే ప్రయత్నం ప్రశంసనీయమైనది” అన్నారు. భవిష్యత్తులో జైలు సంస్కరణలను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో ఎన్. మురళి బాబు (ఐజీ ప్రిజన్స్), డా. డి. శ్రీనివాస్ (డీఐజీ ప్రిజన్స్), ఎం. సంపత్ (డీఐజీ ప్రిజన్స్), ఎన్. శివ కుమార్ గౌడ్ (సూపరింటెండెంట్, కేంద్ర జైలు), డి. కలిదాస్ (సూపరింటెండెంట్, వ్యవసాయ కాలనీ) తదితర అధికారులు పాల్గొన్నారు.



# మాగంటి సునీత విజయం కోసం కృషి చేయాలి

- కేటీఆర్, హరీష్ రావు
- బిఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశంలో నేతల పిలుపు, కార్యకర్తల్లో ఉత్సాహం

**జూబ్లీహిల్స్, అక్టోబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పిలుపునిచ్చారు. సోమవారం రహమత్ నగర్ ఎస్పీఆర్ హిల్స్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత, పార్టీ నాయకుడు రామ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చాలని, ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రజల విశ్వాసం మాగంటి సునీతపై నిలవడం ద్వారా బిఆర్ఎస్ మరోసారి జూబ్లీహిల్స్‌లో గెలుపు జెండా ఎగరవేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. హరీష్ రావు మాట్లాడుతూ, మాగంటి సునీత విజయం పార్టీ ప్రతిష్టకు సంబంధించినదని, ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేస్తే విజయం ఖాయం అవుతుందని చెప్పారు. సభలో బూత్ కమిటీల బలపరచడం, ప్రచార వ్యూహాలు, ఓటర్లతో మమేకం అయ్యే కార్యక్రమాలపై చర్చ జరిగింది.





# అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై)గా ఉద్యోగన్నతి..

**అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 13, తెలంగాణ ముచ్చట్లు;** పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుళ్లుగా బాధ్యతలు నిర్వహిస్తూ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై)గా ఉద్యోగన్నతి పొంది ఖమ్మం కమిషనరేట్ కు కేటాయించబడిన పోలీస్ అధికారులు సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం పాల్గొన్నారు.





# బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

**బొల్లారం, అక్టోబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ బొల్లారం రీసాలా బజార్‌లో నిర్వహించిన బొడ్రాయి (శీతలాంభ) అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామదేవతల పూజలతో గ్రామాల్లో శాంతి, సంపదలు నెలకొంటాయని అన్నారు. రిసాలా బజార్ ప్రజలు భక్తిశ్రద్ధలతో బొడ్రాయి పెట్టి అమ్మవారిని ప్రతిష్ఠించుకున్నందుకు అభినందనలు తెలిపారు. ప్రజలందరూ చల్లగా, ఆనందంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని ఆయన చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఎక్కడ జరిగినా బోనాల పండుగలు అన్నీ అమ్మవారికే అంకితం అని పేర్కొన్నారు. బొడ్రాయి అమ్మవారు కంటికి రెప్పలా కాపాడాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బానుక మల్లికార్జున్, రాజిరెడ్డి, కిరణ్ కుమార్, ప్రవీణ్, చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుడు దొమ్మాటి కిరణ్ కుమార్ రావు జన్మదిన వేడుక

**ఎంఎల్సీ కోదండరాం శాలువా కప్పి సత్కారం**

**ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసిన కోదండరాం**

**మేడ్చల్ మల్కాజ్గిరి, అక్టోబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ ఉద్యమానికి కీలకంగా పనిచేసిన తెలంగాణ ఉద్యమకారు ల ఫోరం మీడియా కో-ఆర్డినేటర్, మాజీ జేఏసీ కన్వీనర్ దొమ్మాటి కిరణ్ కుమార్ రావు జన్మదిన వేడుకలు సోమవారం హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎం. కోదండరాం ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. పుష్ప

గుచ్ఛం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించి, స్వీట్ తినిపించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని కిరణ్ కుమార్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎం. కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జేఏసీ పాత్ర ఎంతో కీలకమైంది. రాష్ట్ర సాధన కోసం టీజేఏసీ ఆధ్వర్యంలో జిల్లాల వ్యాప్తంగా నిరాహార దీక్షలు, రోడ్లు బ్లాక్‌లు, ర్యాలీలు, నిరసనలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాం. ఆ నిరసనలే తెలంగాణ సాధనకు దారితీశాయి. ఆ ఉద్యమంలో దొమ్మాటి కిరణ్ కుమార్ రావు చేసిన సేవలు, కృషి ప్రశంసనీయ మైనవి,” అని అన్నారు. కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులందరికీ కిరణ్ కుమార్ రావు ఒక ప్రేరణ అని, ఆయన ప్రజాసేవా దృక్పథం యువతకు మార్గదర్శకం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జేఏసీ

# డాక్టర్ నిర్లక్ష్యంతో యువకుడి మృతి

**కీసర, అక్టోబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** కీసర ప్రాంతంలో జరిగిన హృదయ విదారక ఘటన స్థానికులను కలచివేసింది. స్థానిక నితిన్ హాస్పటల్‌లో వైద్యుల నిర్లక్ష్యంతో యువకుడు ప్రాణాలు కోల్పోయినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. ఆదివారం బొడ్రాయి పండుగ నేపథ్యంలో బంధువుల ఇంటికి వచ్చిన మహేష్ యాదవ్ (యాదాద్రి జిల్లా పగిడిపల్లి నివాసి) సాయంత్రం అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతనిని కీసరలోని నితిన్ హాస్పటల్‌కు తీసుకెళ్లారు. డాక్టర్లు ఇంజెక్షన్లు ఇచ్చి చికిత్స ప్రారంభించిన కొద్దిసేపటికే మహేష్ మాట్లాడలేని స్థితికి చేరాడు. ఆందోళన చెందిన బంధువులు వైద్యుల సూచనలతో నాగారం విజయ్ హాస్పిటల్కి తరలించగా, మార్గమధ్యలోనే మహేష్ మృతి చెందాడు. దీంతో ఆగ్రహానికి గురైన మహేష్ బంధువులు నితిన్ హాస్పటల్ ఎదుట ఆందోళనకు దిగారు. హాస్పటల్‌లోని ఫర్నిచర్, ఎయిర్ కండిషనర్లు ధ్వంసం చేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ కొంతసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. బంధువులు డాక్టర్ నిర్లక్ష్యమే ఈ దుర్ఘటనకు కారణమని ఆరోపిస్తుండగా, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.




# మనోవాహారావుకు నివాళులర్పించిన సిపిఐ నాయకులు



**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 13, తెలంగాణ ముచ్చట్లు;** చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ సీనియర్ నాయకులు మందా మనోవాహారావు (70) అనారోగ్యంతో రాత్రి మృతి చెందినారు వారి పార్థివదేహానికి సిపిఐ పార్టీ జెండా కప్పి పూలువేసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు పావులూరి మల్లికార్జునరావు మేకల శ్రీనివాసరావు సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సిపిఐ మండల నాయకులు వేముల జానికిరాములు పదిలం వెంకటనరసయ్య సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి చాట్ల రమేష్ కోమాట్లగూడెం గ్రామ శాఖ కార్యదర్శి అవులూరి రామిరెడ్డి గ్రామ నాయకులు షేక్ జాన్ పంది శేఖర్ చాట్ల మొరాజీ బాబు కొమ్ము ఫిలిప్ క్రిష్ణ ఈ బాబు మాజీ సర్పంచ్ చాట్ల సురేష్ అరికోట్ల భాస్కర్ పుల్లయ్య చాట్ల శ్రీను చాట్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా ఆరుద్రోత్సవం

**పాలకుర్తి , తెలంగాణ ముచ్చట్లు :** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా ఆరుద్రోత్సవ కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేద పండితులు భక్తులకు ఆశీర్వచనము, ఆశీర్వాదం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు దేవగిరి లక్ష్మన్న శర్మ, దేవగిరి అనిల్ శర్మ, దేవగిరి సునీల్ శర్మ పాల్గొన్నారు.



# సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 13, తెలంగాణ ముచ్చట్లు;** ఆన్లైన్ లో పార్ట్ టైమ్ జాబ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 30 లక్షలు రూపాయలు మోసం చేసిన కేసులో ఒక్కరినీ ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు మహారాష్ట్ర లో ని ఔరంగ బాద్ జిల్లా ఛత్రపతి శంబాజీ నగర్ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లా వెంసూర్ మండలం కి చెందిన ప్రవైట్ ఉద్యోగి కి టెలిగ్రామ్ ద్వారా పరిచయం అయి ఆన్లైన్ లో పార్ట్ టైమ్ జాబ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి టెలీ గ్రామ్ మరియు వాట్సప్ ద్వారా సుమారు 30 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను "5" లక్షల రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హోల్డర్ అయిన రవీంద్ర లక్ష్మణ్ రావు జారస్, వయస్సు 40 సం. అతనిని గుర్తించి మహారాష్ట్ర లో ని ఔరంగబాద్ జిల్లా ,కేశర్సింగ్ పుర , కోకాన్వాడీ ఛత్రపతి శంబాజీ నగర్ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సి హెచ్ ఆర్ వి ఫణిందర్ ని మరియు అట్టి టాస్క్ లో పాల్గొన్న ఇన్స్పెక్టర్లు షేక్. యాసీన్ , కె. నరేశ్, ఎస్సైలు కృష్ణ ,విజయకుమార్, మరియు కానిస్టేబుల్స్ రాజేందర్ , సంతోష్, మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సిపి సునీల్ దత్, ఐపీఎస్ అభినందించారు.

# మధిరలో ఘనంగా టీడీపీ సన్నాహక సమావేశం

## హాజరైన రాష్ట్ర నేతలు

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 13, తెలంగాణ ముచ్చట్లు;** మధిర నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో సన్నాహక సమావేశం పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంత రావు అధ్యక్షతన ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి పొలిట్ బ్యూరో సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కిని నరసింహులు, మరియు అధికార ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం హాజరై మాట్లాడుతూ.. తెలుగుదేశంపార్టీ కార్యకర్తల కృషి అంకితభావం వల్లనే తెలంగాణలో 188000 సభ్యత్వాలు నమోదు చేయగలిగామని, గత ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా దివాళా తీసిన ఆంధ్రప్రదేశ్ ను సీఎం చంద్రబాబు, ప్రస్తుతం గాడినపెట్టే పనిలోవున్నారని, త్వరలోనే తెలంగాణపై కూడా దృష్టి పెడతారని చెక్కుచెదరని కార్యకర్తల మనోబలంతో పార్టీ పునర్వైభవం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు, తెలంగాణలో టిడిపి అధికార ప్రస్థానం ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభం కావాలని, ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల స్వర్గస్తులైన టిడిపి సీనియర్ కార్యకర్త పోతినేని వరమ్మ గారికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వరమ్మ స్వగృహంలో జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొని వరమ్మ కుటుంబ సభ్యులకు సంఘీభావం ప్రకటించారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాపా కృష్ణ మోహన్, రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మల్లెంపాటి అప్పారావు, వేమూరి సునీల్, యలమంచిలి శివ, దోమందుల సామేలు, మార్నేడి పుల్లారావు, చెరుకూరి చలపతిరావు. నున్నా తాజుద్దీన్, వంగాల రామకోటి, రాజరాజేశ్వరి, వనమా వాసు, నాగార్జున పు శ్రీనివాస్, గడిపడి వెంకటేశ్వరరావు, పాలడుగు కృష్ణప్రసాద్, బోయిన వెంకన్న, చట్టు వెంకటేశ్వర్లు, మేడా వెంకటేశ్వర రావు, చెరుకూరి కృష్ణారావు, అనుమోలు సతీష్, గద్దల ప్రకాశరావు, చటారి మునలి, వాసిరెడ్డి ప్రకాశరావు, ఉపేంద్ర, వేల్పుల కొండ, వినుకొండ కృష్ణమూర్తి, యడవల్లి నాగభూషణం, నాగులంచ శ్రీనివాసరావు, మహిళా విభాగం బాధ్యులు కోనేరు రాణి, మేడేపల్లి రాణి, రత్నకుమారి పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీలో సమాచార హక్కు ఘనంగా వార్షికోత్సవాలు




**నాగారం, అక్టోబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మారుతి గార్డెన్ ప్రాంగణంలో సోమవారం రోజున సమాచార హక్కు చట్టం వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ – "సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి బలాన్నిచ్చే శక్తివంతమైన సాధనం. ప్రభుత్వ పనితీరు, పాలనా వ్యవస్థపై ప్రజలకు పూర్తి సమాచారం తెలుసుకునే అవకాశం ఈ చట్టం కల్పిస్తోంది. పారదర్శక పాలన సాధనలో ప్రతి పౌరుడు ఈ హక్కును వినియోగించుకోవాలి," అని పేర్కొన్నారు.కార్యక్రమంలో అధికారుల మధ్య చర్చా వేదికను ఏర్పాటు చేసి, ప్రజల్లో సమాచార హక్కుపై చైతన్యాన్ని పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పౌరులతో ప్రత్యక్ష చర్చల ద్వారా సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నారాయణ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ బి. నాగేశ్వర రావు, బి. సురేష్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి రాజ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎ. బాబు, ఎంవిరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రవణ్ కుమార్, సి.సి.ఆర్. నిఖిలేశ్వర్, అన్ని వార్డుల వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా సమాచార హక్కు చట్టంపై పాంప్లెట్లు పంపిణీ చేయడంతో పాటు హెల్ప్‌లైన్ నంబర్లు, అప్లికేషన్ ప్రక్రియలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా ముగిసిందని కమిషనర్ తెలిపారు.

# ఉప్పల్ హిల్స్, కురుమనగర్, లక్ష్మీ నరసింహ కాలనీలకు మహర్దశ

## రూ.55 లక్షలతో స్ట్రాం వాటర్ పైపు లైన్ సీఎం రేవంత్ రెడ్డి చొరవతో అభివృద్ధి పనులు వేగవంతం



**ఉప్పల్, అక్టోబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని ఉప్పల్ హిల్స్, కురుమనగర్, లక్ష్మీ నరసింహ కాలనీలకు అభివృద్ధి పరంగా మహర్దశ వచ్చింది. మున్సిపల్ కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.55 లక్షల వ్యయంతో స్ట్రాం వాటర్ పైప్ లైన్ పనులు ప్రారంభమయ్యాయి. అలాగే లక్ష్మీ నరసింహ కాలనీలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే పనులు వేగంగా జరుగుతున్నాయి.

ఈ సందర్భంగా కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ – పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉప్పల్ ప్రాంతానికి నిధులు రాకపోవడంతో అభివృద్ధి పనులు ఆగిపోయాయని విమర్శించారు. నాడు మల్కాజ్గిరి ఎంపీగా, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని ఆమె తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషితో ప్రభుత్వం నుండి భారీగా నిధులు మంజూరు అవుతున్నాయని పేర్కొన్నారు. "ఉప్పల్ డివిజన్‌లో ప్రస్తుతం రోడ్లు, డ్రైనేజీలు, పైపులైన్‌లు, చెరువుల అభివృద్ధి వంటి పలు పనులు చకచకా జరుగుతున్నాయి. ప్రజలకు సౌకర్యాలు కల్పించడమే మా ప్రధాన ధ్యేయం" అని రజితా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

ఉప్పల్ హిల్స్‌లో రూ.55 లక్షలతో స్ట్రాం వాటర్ పైపు లైన్ పనులను, లక్ష్మీ నరసింహ కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ అభివృద్ధి పనులను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే ఉప్పల్‌లో రూ.27 కోట్లతో నల్లచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాజ్ కుమార్, నాయకులు దుర్గం నవీన్ యాదవ్, బాజా అబ్బయ్య, గోవింద్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్లా ప్రభాకర్ రెడ్డి, పి. రామచందర్, మంగ సుధాకర్ యాదవ్, టి. శ్రీనివాస్ రెడ్డి, అక్కు రవి, కుమార్ స్వామి, మహేందర్, సంజయ్, హుస్సేన్, ఎన్. కిట్టు, శేఖర్, రాములు, నర్సింహ గౌడ్, ఊషయ్య, రాజు చారి, అయిలయ్య, బాబూరావు, శ్రీనివాస్, సైదులు, కృష్ణ, రాజ్ కుమార్, చట్టి, రామకృష్ణ, రమేష్, సోమేష్, గుర్రం రమేష్, నరేందర్, ఎం.డి. హర్షద్, మాజిద్, రవీందర్, కొమురయ్య, కె.కుమార్, హరీష్, దయాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ -13, తెలంగాణ ముచ్చట్లు:** నెలవారి తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవిఎం గోడౌన్ సీల్ ను ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్లు ఉన్న గది సీల్ కలెక్టర్ పరిశీలించారు. ఫైర్ అలారం సరి చూసుకోవాలని, అగ్నిమాపక యంత్రాలు కండీషన్ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు ఉన్నారు.





# సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ -13, తెలంగాణ ముచ్చట్లు;** సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో
జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు సోమవారం నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమాజంలో ఇటీవల కాలంలో హార్ట్ ఎటాక్ వల్ల చాలా మంది మరణిస్తున్నారని, హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే సిపిఆర్ చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. సిపిఆర్ చేసేందుకు వైద్య రంగంలో ఎటువంటి అనుభవం అవసరం లేదని, సాధారణ మనుషులు కూడా సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గోల్డెన్ అవర్ లో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడగలుగుతామని అన్నారు.
మనిషి ఎప్పుడైనా స్పృహ కోల్పోతే వెంటనే సిపిఆర్ చేయాలని కలెక్టర్ సూచించారు. సిపిఆర్ ఒక లైఫ్ స్కిల్ అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం. అండ్ హెచ్ఓ చందూ నాయక్, ప్రోగ్రాం అధికారి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి ప్రతిరూపం డా.అవినాష్

**రక్తదానం చేసి ప్రాణం కాపాడిన గంగారం పీహెచ్‌సీ వైద్యుడు.**



**సత్తుపల్లి, అక్టోబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** మానవత్వం ఇంకా సజీవంగా ఉందని నిరూపించారు గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యుడు డాక్టర్ అవినాష్. వైద్య సేవలకే పరిమితం కాకుండా, రక్తదానం చేసి ఒకరి ప్రాణాన్ని కాపాడి మానవత్వానికి మూర్తిరూపంగా నిలిచారు.

వివరాల్లోకి వెళితే.. తుంబూరు గ్రామానికి చెందిన రాంబాబు అనే వ్యక్తి ఆరోగ్యం బాగోలేక గంగారం పీహెచ్‌సీకి వచ్చారు. వైద్య పరీక్షల్లో ప్లేట్‌లెట్లు తీవ్రంగా తగ్గినట్లు గుర్తించిన డాక్టర్ అవినాష్, వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాలని సూచించారు. రాంబాబు అక్కడ చేరి చికిత్స పొందుతుండగా, ఆయన పరిస్థితిని తెలుసుకోవడానికి డాక్టర్ అవినాష్ స్వయంగా ఖమ్మం ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ వైద్యులు ప్లేట్‌లెట్లు ఎక్కించాల్సిన అవసరం ఉందని చెప్పడంతో, సత్తుపల్లి నుంచి ఇద్దరు వ్యక్తులు రక్తదానం చేయడానికి ముందుకొచ్చినా, వారి రక్తం సరిపోలేదు. పరిస్థితి విషమంగా మారుతుండటంతో, డాక్టర్ అవినాష్ స్వయంగా రక్తదానం చేసి రాంబాబు ప్రాణాన్ని కాపాడారు.

ఈ సంఘటనతో వైద్య వర్గాలు, ప్రజలు డాక్టర్ అవినాష్‌ను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం చేయడం వలన ప్రాణాలను కాపాడవచ్చు. ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్నవారికి తోడ్పడాలని, రక్తదానం మన ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. అపోహలను వదిలి ముందుకు రావాలి అని అన్నారు.



# ఓట్ల చోరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

**దేవన్న యాదవ్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్**

**వనపర్తి, అక్టోబర 13 (తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి నియోజకవర్గం మూసాపేట మండలం, మహ్మద్ హుస్సేన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం. దేవన్న యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పి. సతీష్ కుమార్ రెడ్డి నేతృత్వంలో గ్రామ ప్రజల నుండి సంతకాలు సేకరించారు.కాంగ్రెస్ పార్టీ నిర్ణయం ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో కనీసం 100 మందితో సంతకాల సేకరణ చేపట్టాలని ఏఐసీసీ ఆదేశించిన నేపథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా దేవన్న యాదవ్ మాట్లాడుతూ,

దేశంలో బీజేపీ పార్టీ పెద్ద ఎత్తున ఓటు చోరీ చేసి మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని అన్నారు. త్వరలో జరగబోయే బీహార్ ఎన్నికల్లో కూడా బీజేపీ పెద్ద ఎత్తున ఓటు చోరీ చేసిందని, ఆ విషయాన్ని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆధారాలతో చూపించారని తెలిపారు.ఎన్నికల సంఘం కానీ, బీజేపీ కానీ ఆ ఆధారాలను ఖండించలేకపోయాయని దేవన్న యాదవ్ పేర్కొన్నారు.

2018 తెలంగాణ ఎన్నికల్లో ఈవీఎం ట్యాంపరింగ్ జరిగినట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయని, దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉన్నప్పటికీ ఒక్క సీటు మాత్రమే గెలవడం దానికి ఉదాహరణ అని అన్నారు.ప్రజాస్వామ్యంలో వ్యక్తి అభిప్రాయాన్ని దొంగలించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు.

బీహార్ రాష్ట్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన "ఓట్ అధికార యాత్ర"తో ఎన్నికల సంఘం కొత్త ఓటర్ల జాబితాను విడుదల చేయడం ఆయన విజయమని అన్నారు.మహ్మద్ హుస్సేన్ పల్లి గ్రామంలో మొత్తం 100 సంతకాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో పి. సతీష్ కుమార్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కురుమూర్తి కిష్టారెడ్డి, ఉత్తన్న శేఖర్, అండెపు వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.



# ఫైలేరియా ( బోధకాలు) వ్యాధి నిర్ధారణ పరీక్షలు...

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 13, తెలంగాణ ముచ్చట్లు;**

సోమవారం డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో చింతకాని మండలం నేరేడ గ్రామం లో బోదకాలు వ్యాధినిర్ధరణ పరీక్షలు ప్రారంభించబడింది. రెండు రోజులు పాటు బోదకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించుటకు ఏర్పాటు చేయబడింది, ఈ పరీక్షలు ప్రభుత్వము వారి ఆదేశానుసారం గుర్తించబడిన ఇండ్లలో మాత్రమే ఈ పరీక్షలు నిర్వహించిన తర్వాత వ్యాధి నిర్ధారణ అయినట్లయితే వారికి చికిత్స అందించ బడును ఈ ప్రోగ్రాం 13,14 నేరడ ,15,16 పాతర్లపాడు 17,18 లచ్చగూడెం గ్రామాలలో జరుగును ఈ ప్రోగ్రామ్ అల్తాఫ్ , పల్లె దవఖాన డాక్టర్ సోయల లు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నేత్ర సూపర్వైజర్లు వీరేందర్ నాగేశ్వరావు ల్యాబ్ టెక్నీషియన్ రామారావు పద్మ ఆశలు పాల్గొన్నారు...





# రోడ్డు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలంటూ వినత పత్రం అందజేత రాజ్ కిరణ్

**తెలంగాణ ముచ్చట్లు జోగులాంబ గద్వాల్ జిల్లా:** శ్రీరామ్ రెడ్డి వారి అల్లుడు రాజ్ కిరణ్ అన్న రాజోలి గ్రామ ప్రజలు రోడ్డు సమస్యతో బాధతో ప్రయాణం చేస్తున్నటువంటి స్కూల్ బస్ చిన్నారులు పత్తి వాహనాలు సోదరులు వ్యాపారస్తులు ఆటోలు డ్రైవర్లు వారి అంత కలిసి వారి దృష్టికి తీసుకొని వెళ్లాలి వెళ్ళినందుకు వారి టిఆర్ఎస్ పార్టీ తరఫున అల్లంపూర్ నియోజకవర్గ టిఆర్ఎస్ ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి అలాగే ఎమ్మెల్యే విజయుడు వారి ఆధ్వర్యంలో రోడ్డుకు టిప్పర్లతో ఎర్ర మట్టి గుంతలకు వేయాలంటూ వారు మాట్లాడుతూ కిరణ్ అన్న తెలియజేయడం జరిగింది అలాగే ఈ సమస్యను బి సంతోష్ కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లాలి అంటూ రోడ్డు సమస్య గురించి వెళ్లాలంటే వారికి వినుతపత్రం అందజేసి అలాగే రాజోలి గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో కలిసి రాజోలి టు శాంతినగర్ రోడ్డు గురించి మాట్లాడి రోడ్డు సమస్యలు ఎన్నో విషయాలను గురించి తెలియజేసి విచారించారు కార్యక్రమంలో రాజోలి గ్రామ ప్రజలు పాల్గొన్నారు పార్టీ లీడర్లు నాయకులు వీరేశ్ మధు ఈరన్న సురేష్ ప్రజలు రైతులు సోదరులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వ్యూహంపై యువనాయకుడు తుమ్మల యుగంధర్ నేతృత్వంలో సమీక్ష



**సత్తుపల్లి, అక్టోబరు 13 (తెలంగాణ ముచ్చట్లు):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహ రూపకల్పన వేగం అందుకుంది. ఈ క్రమంలో ఈ రోజు తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్‌తో యువనాయకుడు తుమ్మల యుగంధర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో పార్టీ బలపరిచే దిశగా తీసుకోవాల్సిన చర్యలు, ఓటరుల వద్దకు చేరుకునే మార్గాలు, యువతలో పార్టీ పట్ల నమ్మకం పెంపొందించే విధానాలపై సవివరంగా చర్చ జరిగింది. యుగంధర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పునరుత్థానానికి యువతే బలమని, ప్రజల సమస్యలను అడుగు అడుగునా చేరవేసి పార్టీ విజయాన్ని ఖాయం చేస్తామన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజా అనుకూల విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. పార్టీ బలమైన కేడర్‌తోనే విజయాన్ని సాధించగలమని, ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజలతో మమేకమై పనిచేయాలని పిలుపునిచ్చారు.

# జర్నలిస్టు వెంకటకృష్ణ మృతికి టి జె ఎఫ్ ఘన నివాళి

**మంచి మిత్రుని కోల్పోయాం**
**టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**



**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 13, తెలంగాణ ముచ్చట్లు;** స్కై లైన్ దినపత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్, టి యు డబ్ల్యూ జె టీజేఎఫ్ ఖమ్మం నగర ఉపాధ్యక్షులు వి. వెంకట కృష్ణారావు (50) ఆదివారం రాత్రి తీవ్రమైన గుండె నొప్పితో మృతి చెందారు. గుండె నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు వెంకటకృష్ణను ఆస్పత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. జర్నలిస్టు వెంకటకృష్ణ మృతి వార్త సమాచారం తెలుసుకున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం సోమవారం శ్రీనగర్ కాలనీలోని మృతుని నివాసానికి వెళ్లి వెంకటకృష్ణ భౌతిక కాయం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా టీజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం జరిగిన అనేక ఆందోళన కార్యక్రమాలలో వెంకటకృష్ణ ముందుండి జర్నలిస్టుల శ్రేయస్సు కోసం చురుకుగ పని చేసిన వ్యక్తి అని, ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ మంచి పేరును సంపాదించుకున్నారని, నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా గుర్తింపు పొందిన వెంకటకృష్ణ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

జర్నలిస్టు వెంకటకృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, ఉపాధ్యక్షులు వనం నాగయ్య, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, 6టీవీ స్టాఫ్ రిపోర్టర్ కె . హరీష్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, ఉల్లోజ్ రమేష్ ,జర్నలిస్టు నాయకులు కాపర్తి నరేందర్, పానకాలరావు,ప్రభాకర్ రెడ్డి, సాయి, మురళి, నరసింహారావు, పి సి డబ్ల్యూ నరేష్, సాక్షి హుస్సేన్, కళ్యాణ్, ఐకాన్ న్యూస్ లక్ష్మణ్, తోట గణేష్, సి కె న్యూస్ ఉపేందర్, ఐజెయు నాయకులు నామ పురుషోత్తం, శీలం శ్రీనివాస్, మేడి రమేష్, నరసయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఇద్దరు నిందితులపై పీడీ యాక్ట్ కొనసాగింపు

**ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి**



**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 13, తెలంగాణ ముచ్చట్లు;** ఈ ఏడాది ఫిబ్రవరిలో 179 కేజీల గంజాయి అక్రమ రవాణా చేస్తూ పోలీస్ తనిఖీలో పట్టుబడిన సిద్ధిపేట, నల్లగొండ జిల్లాకు చెందిన పల్లపు రఘు 36సం,, మహమ్మద్ ఖాజా పాషా 29సం,,పై ఆగష్టు 26న పీడీ యాక్ట్ అమలు చేసిన కూసుమంచి పోలీసులు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగిందని, ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్ అమలుకు ఇద్దరు నిందుతులు అర్హులని పేర్కొంటూ తెలంగాణ అడ్వైజరీ కమిటీ బోర్డు నిర్ధారిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు.

వివరాల్లోకి వెళితే.. (1)మందపల్లి గ్రామము, చిన్నకోడూరు మండలం, సిద్ధిపేట జిల్లాకు చెందిన పల్లపు రఘు 36సం:లు (ప్రస్తుతం బుద్ధనగర్, బోడుప్పల్, హైదరాబాద్ నివాసం) (2) వెంకటాద్రి పాలెం గ్రామం, మిర్యాలగూడెం మండలం, నల్లగొండ జిల్లా చెందిన మహమ్మద్ ఖాజా పాషా 29సం:లు, సదరు నిందుతులు 2025 ఫిబ్రవరి 24న రాత్రి చేగొమ్మ X రోడ్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా కూసుమంచి వైపు నుండి అనుమానస్పదంగా వస్తున్న కారులో తనిఖీ చేయగా 89 లక్షల విలువ గల సుమారు 179కేజీల గంజాయి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి అరెస్టు రిమాండ్ తరలించారు. ఆగష్టు 26 న నిందుతులపై అమలు చేసిన పీడీ యాక్ట్ పత్రాలను కూసుమంచి ఇన్స్పెక్టర్ సంజీవ్ నెలకొండపల్లి ఎస్సై సంతోష్ అందజేసి చంచల్ గూడ సెంట్రల్ జైలు కు తరలించారు.

# బెనిఫిట్స్ ఇవ్వకపోతే ఉద్యమమే





పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించకపోతే ఉద్యమమేనని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో 200 మందితో నామినేషన్లు వేస్తామని రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ హెచ్చరించింది. 2024 మార్చి నుంచి విరమణ పొంది, బకాయిలు అందక ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగులకు సోమవారం రాత్రి కరీంనగర్ జిల్లాకేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో కొవ్వొత్తులతో ఆ సంఘం ప్రతినిధులు నివాళులర్పించారు. విశ్రాంత ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రేవా జిల్లా అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి మాట్లాడారు. ఏడాది క్రితం నుంచి రిటైర్డ్ అయిన ఉద్యోగుల పరిస్థితి కడుదయనీయంగా మారిందని, దాచుకున్న డబ్బులు అందక ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 26 మంది చనిపోయినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇంకా అనేకమంది చావుబతుకుల మధ్య దవాఖానల్లో కొట్టుమిట్టాడుతున్నారని, పెన్షనర్లు చావకముందే వారికి చెల్లించాల్సిన బకాయిలు ప్రభుత్వం అందజేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు, ప్రధానకార్యదర్శి గద్దె జగదీశ్వరాచారి, సుంకిశాల ప్రభాకర్‌రావు మాట్లాడుతూ, చనిపోయిన పెన్షనర్ల కుటుంబాలకు వెంటనే బకాయిలు చెల్లించాలని, ఎక్స్‌గ్రేషియా కూడా అందజేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : పొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# "బిజినెస్‌మ్యాన్‌తో త్రిష పెళ్లి రూమర్స్‌పై క్లారిటీ ఇచ్చిన చెన్నై చంద్రం!"

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష ఇటీవల పెళ్లి వార్తలలో హాట్ టాపిక్ అయిన విషయం తెలిసిందే.. తన తోటి హీరోయిన్స్ అందరు పెళ్లి చేసుకుంటున్నా త్రిష మాత్రం సింగిల్‌గానే ఉంటూ సినీ కెరీర్‌ను విజయవంతంగా కొనసాగిస్తుంది. నాలుగు పదుల వయసు దాటిన తర్వాత కూడా గ్లామర్‌తో అలరిస్తుంది. అయితే ఇటీవల చండీగఢ్‌కు చెందిన ఓ వ్యాపారవేత్తతో త్రిష వివాహం ఫిక్స్ అయిందంటూ సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి. తల్లిదండ్రుల ఒప్పందంతో ఈ బంధం దాదాపు ఖరారయ్యిందని, త్వరలోనే పెళ్లికి సిద్ధమవుతున్నారన్న రూమర్లు చక్కర్లు కొట్టాయి. ఈ వార్తలపై చివరికి త్రిష స్పందించాల్సి వచ్చింది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పెట్టిన పోస్ట్‌లో, "నా కోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వారిని నేనెప్పుడూ ప్రేమిస్తానండి. ఇప్పుడు నా హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా" అంటూ సెటైరిక్‌గా రియాక్ట్ అయ్యారు. దీనితో త్రిష పెళ్లి వార్తల్లో నిజం లేదన్నది స్పష్టమైంది. ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ఫ్యాన్స్ తమ అభిమాన నటి పోస్ట్‌కి స్టన్నింగ్ కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2015లో త్రిషకు ప్రముఖ వ్యాపారవేత్త వరుణ్ మణియన్‌తో నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే. కానీ కొన్ని కారణాల వల్ల ఆ నిశ్చితార్థం రద్దయింది. పెళ్లి తర్వాత సినిమాలు చేయడంపై అభిప్రాయ భేదాలు తలెత్తడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నారనే టాక్ అప్పట్లో నడిచింది. ప్రస్తుతం త్రిష కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌తో బిజీగా ఉంది. కోలీవుడ్, టాలీవుడ్‌లో వరుస సినిమాలతో ముందుకెళ్తున్నారు. తెలుగులో మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'విశ్వంభర' సినిమాలో నటిస్తున్నారు. వశిష్ట్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సోషియో-ఫాంటసీ చిత్రంలో ఆమె ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. అలాగే సూర్య హీరోగా నటిస్తున్న 'కరుప్పు' సినిమాలో కూడా త్రిష లీడ్ రోల్ చేస్తున్నారు. ఈ సినిమా కోసం ఆమె ఆర్.జె. బాలాజీ డైరెక్షన్‌లో పనిచేస్తున్నారు. 42 ఏళ్ల వయసులోనూ త్రిష సినిమాల్లో తన హవాను కొనసాగిస్తుండటం అభిమానులకు గర్వకారణంగా మారింది.





# విజయ్ కొత్త సినిమా లాంచ్ .. హీరోయిన్‌గా ఆ అందాల భామ కన్ఫర్మ్!

విజయ్ దేవరకొండ అభిమానులకు గుడ్ న్యూస్! 'కింగ్డమ్' మూవీ తర్వాత కొంత గ్యాప్ తీసుకున్న విజయ్ దేవరకొండ, తన తదుపరి సినిమాను లాంఛనంగా ప్రారంభించాడు. దిల్ రాజు నిర్మాణంలో, 'రాజావారు రాణిగారు' ఫేమ్ రవి కిరణ్ కోలా దర్శకత్వంలో ఈ ప్రాజెక్ట్ తెరెకెక్కనుంది. మాస్ యాక్షన్, రూరల్ డ్రామా నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రం ప్రారంభ వేడుక శనివారం హైదరాబాద్‌లో సైలెంట్‌గా జరిగింది.ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచే అంచనాలు నెలకొన్నాయి. ''కత్తి నేనే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే..'' అనే పంచ్ లైన్‌తో, కత్తి పట్టుకున్న రక్తంతో తడిచిన చేయి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఇప్పటికే విడుదల చేసి ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచారు. సినిమా రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో నడవనుందని విజయ్ గతంలో వెల్లడిరచాడు. ఈ సినిమా ఓపెనింగ్ ఈవెంట్‌కి మూవీ యూనిట్ అంతా హాజరవగా, అక్కడ నుంచి లీకైన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రత్యేకంగా ఈ ఈవెంట్‌కి కీర్తి సురేష్ హాజరుకావడం, ఈ సినిమాలో ఆమెనే హీరోయిన్ అని గట్టి సంకేతాలు ఇస్తోంది. గతంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఉండనుందని రూమర్లు రాగా,ఇప్పుడు ఈ పిక్‌తో క్లారిటీ వచ్చినట్టే అని అంటున్నారు. స్క్రిప్ట్ వర్క్ పూర్తైన నేపథ్యంలో త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. విజయ్ దేవరకొండ మాస్ మేనరిజం, బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్టు మరోసారి పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో కనపించనున్నారని టాక్. ఇక కీర్తి సురేష్ వంటి టాలెంటెడ్ నటితో ఈ జోడీ ఫ్రెష్ ఫీల్ ఇవ్వడంతో పాటు సినిమా క్రేజును పెంచుతోంది. 'లైగర్', 'ఖుషి' లాంటి సినిమాల తర్వాత విజయ్ దేవరకొండకు సరైన హిట్ దక్కలేదు. అయితే ఈసారి దర్శకుడు, కథతో పాటు బలమైన టెక్నికల్ టీమ్‌ను రెడీ చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌తో విజయ్ మళ్లీ ఫామ్‌లోకి వస్తాడా? అన్న ఆసక్తికర ప్రశ్నకు సమాధానం త్వరలోనే లభించనుంది. ఇంకా టైటిల్ ఖరారు కాని





# "బావమరిది నితిన్ పెళ్లి.. హంగామా మొత్తం ఎన్టీఆర్ భుజాన!"



ఈ ఏడాది టాలీవుడ్ లో ఉన్న సగం మంది బ్యాచిలర్స్.. పెళ్లిపీటలు ఎక్కారు. కొందరికి నిశ్చితార్థాలు అవ్వగా.. ఇంకొందరు ఎంచక్కా పెళ్లిళ్లు చేసుకొని ఒక ఇంటివారయ్యారు. అందులో నార్నె నితిన్ కూడా యాడ్ అయ్యాడు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ బావమరిదిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యాడు నితిన్. ఎన్టీఆర్ భార్య లక్ష్మీ ప్రణతి తమ్ముడే నార్నె నితిన్. శ్రీశ్రీశ్రీ రాజావారు సినిమాతో ఎంట్రీ ఇచ్చినా .. దానికన్నా ముందు మ్యాడ్ సినిమా రిలీజ్ అయ్యి మంచి విజయం అందుకోవడంతో మొదటి సినిమాతోనే హిట్ అందుకున్న గుర్తింపు తెచ్చుకున్నాడు. మ్యాడ్ తరువాత ఆయ్, మ్యాడ్ స్క్వేర్ తో హీరోగా ఒక మాదిరిగా నిలబడ్డాడు . ఇక దీంతో వెంటనే పెద్దలు నితిన్ కు పెళ్లి చేయాలని ప్లాన్ చేశారు. దగ్గుబాటి వెంకటేష్ కు దగ్గరి బంధువులు అయిన తాళ్లూరి వెంకట కృష్ణ ప్రసాద్, స్వరూప ల కుమార్తె అయిన శివాని తాళ్లూరితో నార్నె నితిన్ పెళ్లి జరిపించాలని పెద్దలు నిశ్చయించి గతేడాది వీరి నిశ్చితార్థాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఇక నేడు నితిన్ శివానిల వివాహం ఘనంగా జరగనుంది. హైదరాబాద్ శివారులోని శంకర్ పల్లిలో వీరి వివాహం మరికొద్ది సేపటిలో జరగనుంది. బావమరిది పెళ్లి హడావిడి మొత్తం బావ ఎన్టీఆర్ తన భుజాన వేసుకున్నట్లు తెలుస్తోంది. అక్క ప్రణతి, బావ ఎన్టీఆరే కళ్యాణమండపం లో అందరినీ ఆహ్వానిస్తూ కనిపించారు. ఇక ఎన్టీఆర్ లుక్ చాలా కొత్తగా ఉంది. గుబురు గడ్డం, స్లిమ్ పర్సనాలిటీతో ఎంతో అందంగా కనిపించాడు. డ్రాగన్ సినిమా కోసం మెయింటైన్ చేస్తున్న లుక్ లా కనిపిస్తుంది. పెళ్లి కొడుకు నితిన్ లైట్ పింక్ కలర్ షేర్వాణీలో మెరవగా.. పెళ్లికూతురు శివాని రెడ్ అండ్ గోల్డ్ కాంబినేషన్ పట్టు

# చీరకట్టులో నభా ... నడుము అందాలతో ఫ్యాన్స్ ఫిదా!

నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది అందాల భామ నభా నటేష్ . మొదటి సినిమాలో అల్లరిపిల్లగా కనిపించి తెలుగు ప్రేక్షకుల దృష్టిలో బాగానే పడిరది. ఈ సినిమా తరువాత అమ్మడు ఇస్మార్ట్ శంకర్ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారింది. తెలంగాణ పోరి చాందినీగా నభా నటనకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఈ సినిమా తరువాత ఈ చిన్నదాన్ని ఎవరు ఆపలేరు అనుకున్నారు. కానీ, అన్ని అనుకున్నట్లు జరిగితే జీవితం అవ్వదు కదా. అలాగే నభాకు అవకాశాలు వచ్చాయి కానీ, ఆశించిన గుర్తింపు మాత్రం దక్కలేదు. 2021 తరువాత ఈ చిన్నది వెండితెరపైనే కాదు ఇండస్ట్రీలో కూడా ఎక్కడా కనిపించలేదు. ఒక పెద్ద యాక్సిడెంట్.. దాని నుంచి కోలుకోవడానికి సమయం తీసుకున్నట్లు చెప్పుకొచ్చింది. ఇక రీఎంట్రీలో సినిమాలతో బిజీగా ఉంటుంది అనుకుంటే ఫోటోషూట్స్ తో సోషల్ మీడియాలో యుద్ధం ప్రకటించింది. నిత్యం హాట్ హాట్ ఫొటోస్ తో కుర్రకారుకును గిలిగింతలు పెడుతూ వారి కంటికి కునుకే లేకుండా చేస్తుంది. పండగ వస్తే పద్దతిగా.. వీకెండ్ వస్తే వెరీ హాట్ గా ఫోటోషూట్స్ చేస్తూ పిచ్చెక్కిస్తుంది. ఇక తాజాగా నభా చీరకట్టులో చూపు తిప్పుకోనివ్వకుండా చేసింది అంటే ఆశ్చర్యపోనవసరం లేదు. నిండుగా చీరకట్టుకొని.. నడుము అందాలను ఎరగా వేసి.. కవ్వించే చూపులతో కైపెక్కించింది. కాటుక కళ్లను చూస్తూనే మత్తెక్కిపోయే ఫ్యాన్స్ కు.. ఏకంగా నడుము అందాలను చూపించి షేక్ అయ్యేలా చేసింది. అంతటి అందాన్ని అలా చూసేసరికి ఫ్యాన్స్ చూపు తిప్పుకోలేకపోతున్నారు. అందమే అసూయ పడేలా ఉందే అని కొందరు.. చిట్టి నడుమును చూపి.. చిత్రహింస చేస్తుందే అని ఇంకొందరు కామెంట్స్ పెడుతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక


# భోజనం చేసిన వెంటనే యోగా చేస్తే..!

యోగికి ఎటువంటి వ్యాధి లేనట్లుగా, యోగా చేసేవారి ఆరోగ్యానికి ఏ ఢోకా ఉండదని చెబుతున్నారు నిపుణులు. యోగాతో పాటు, ఆహారానికి కూడా మంచి ప్రాముఖ్యత ఇవ్వాలి. ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం ఎలా ఉండాలి? ఆహారం తినడానికి, యోగా చేయడానికి మధ్య ఎంత సమయం ఉండాలి? ఆరోగ్యంగా ఉండాలంటే రోజువారీ కార్యకలాపాల్లో శారీరక వ్యాయామాన్ని భాగం చేసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా చిన్నపాటి యోగాసనాలు ఆరోగ్యానికి చెప్పలేనంత మేలు చేస్తాయి. యోగా శరీర వశ్యతను పెంచడంలో సహాయపడటమే కాకుండా, మొత్తం ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. యోగికి ఎటువంటి వ్యాధి లేనట్లుగా, యోగా చేసేవారి ఆరోగ్యానికి ఏ ఢోకా ఉండదని చెబుతున్నారు నిపుణులు. యోగాతో పాటు, ఆహారానికి కూడా మంచి ప్రాముఖ్యత ఇవ్వాలి. ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం ఎలా ఉండాలి? ఆహారం తినడానికి, యోగా చేయడానికి మధ్య ఎంత సమయం ఉండాలి? అనే విషయాల గురించి సీనియర్ డైటీషియన్, డయాబెటిస్ నిపుణుడు డాక్టర్ నిషా జైన్ మాట్లాడుతూ.. యోగా చేయడానికి ముందు మీ కడుపు సాధ్యమైనంత వరకు ఖాళీగా ఉండాలని అన్నారు. భోజనానికి, యోగాకు మధ్య కనీసం 8 నుంచి 10 గంటల గ్యాప్ నిర్వహించడం మంచిదని సూచించారు. సాయంత్రం త్వరగా భోజనం తినవచ్చు. ఆ తర్వాత ఆ మరుసటి రోజు ఉదయం పూట యోగా క్షేమంగా చేయవచ్చు. అయితే పగటిపూట యోగా చేస్తుంటే మాత్రం తినడానికి, యోగాకి మధ్య కనీసం 1 గంట గ్యాప్ అవసరమని చెప్పారు. అంటే భోజనం తిన్న 1 గంటలోపు యోగా చేయకుండా ఉండాలని అంటున్నారు. యోగా చేసే ముందు తేలికైన ఆహారాలు తినవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. యోగా చేసే ముందు గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ, అరటిపండ్లు, ఆపిల్స్ తినవచ్చు. నట్స్, డ్రైఫ్రూట్స్ వంటి ఆహారాలు తినవచ్చు. ఈ ఆహారాలు శరీరంలో నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తాయి. ఇది యోగా సమయంలో శరీరాన్ని చురుగ్గా ఉంచుతుంది కూడా. ముఖ్యంగా యోగా చేసే ముందు వేయించిన లేదా కారంగా ఉండే ఆహారాన్ని పూర్తిగా మానేయడం మంచిది. ఇది కడుపు ఉబ్బరం, కడుపులో భారమైన అనుభూతి, వికారం వంటి లక్షణాలను కలిగిస్తుంది. యోగా చేసిన 30 నిమిషాల తర్వాత పుష్కలంగా నీరు తాగాలి. ఇది శరీరాన్ని తిరిగి హైడ్రేట్ చేస్తుంది. దీనితో పాటు, కొబ్బరి నీరు లేదా నిమ్మకాయ నీరు కూడా తాగవచ్చు. అలాగే యోగా తర్వాత ప్రోటీన్ ఆహారాలు కూడా తీసుకోవచ్చు. ఇందుకోసం ఉడికించిన గుడ్లు తినవచ్చు.






## ఖాళీ కడుపుతో బెండకాయ నీరు తాగితే..?

మనకు సులభంగా దొరికే కూరగాయల్లో బెండకాయ ఒకటి. ఇది మన వంటకాల్లో తరచుగా వాడతాం. తక్కువ కేలరీలు, ఎక్కువ పోషకాలు ఉన్న బెండకాయ నీళ్లు ఆరోగ్యానికి చాలా మంచివని నిపుణులు చెబుతున్నారు. బెండకాయను రాత్రి నీటిలో నానబెట్టి ఆ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగితే శరీరానికి చాలా మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కానీ దీన్ని ఎంత మోతాదులో తీసుకోవాలి, ఎవరు తాగాలి, ఎవరు తాగకూడదు అన్నదానిపై పూర్తి అవగాహన ఉండాలి. బెండకాయలో ఎక్కువగా ఉండే ఫైబర్ పేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. దీని వల్ల మలబద్ధకం తగ్గుతుంది. అజీర్తి లాంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. బెండకాయలో గ్లూకోజ్ను శరీరం తీసుకోకుండా తగ్గించే గుణం ఉంది. ఇది షుగర్ను అదుపులో ఉంచడంలో సాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. గుండెకు రక్షణ ఇస్తాయి. రక్తనాళాల్లో వాపు తగ్గి గుండె సంబంధిత సమస్యల నుంచి కాపాడుతుంది. బెండకాయలో కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ %ఖ% లాంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి ఎముకలు గట్టిగా అయ్యేలా చేస్తాయి. ఈ నీళ్లు తాగిన తర్వాత కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీని వల్ల ఆకలి తగ్గి ఎక్కువ ఆహారం తీసుకోవడం తగ్గుతుంది. దాంతో బరువు అదుపులో ఉంటుంది. బెండకాయలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల చర్మ సమస్యలు తగ్గుతాయి. ముడతలు, మొటిమలు తగ్గడంలో సాయపడతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. వాంతులు, గ్యాస్, కడుపు ఉబ్బరం.. ఎక్కువ ఫైబర్ వల్ల కొందరికి అజీర్తి లాంటి ఇబ్బందులు రావచ్చు. అలర్జీ వచ్చే అవకాశం.. కొందరు బెండకాయకు అలర్జీ కలిగి ఉంటారు. అలాంటి వారు ఈ నీటిని తాగకూడదు. ఫ్రక్టోజ్ వల్ల అసౌకర్యం.. బెండకాయలో ఉండే ఫ్రక్టోజ్ వల్ల కొందరికి గ్యాస్, అసౌకర్యం కలగవచ్చు. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు జాగ్రత్త.. ఇందులో ఉండే ఆక్సలేట్ పదార్థం రాళ్లు ఏర్పడటానికి కారణం అవుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. బెండకాయ నీళ్ల తయారీ విధానం: ఐదు తాజా బెండకాయలు తీసుకోండి. వాటి చివర్లు కట్ చేసి మధ్యలో చీల్చండి.వీటిని రెండు గ్లాసుల నీటిలో రాత్రంతా నానబెట్టండి.ఉదయం ముక్కలను తీసివేసి ఆ నీటిని ఖాళీ కడుపుతో తాగండి. బెండకాయ నీళ్లు సహజంగా ఆరోగ్యాన్ని పెంచే ఒక మంచి మార్గం. కానీ దీన్ని రోజూ తీసుకునే ముందు మీ ఆరోగ్య పరిస్థితులను ఆలోచించుకోండి. అవసరమైతే డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది.

## ఈ అలవాట్లు ఉంటే పాతిక ఏళ్లకే వృద్ధాప్యం..



కొంత మంది పాతికేళ్లకే నలభై ఏళ్ల మాదిరి కనిపిస్తుంటారు. ముఖ్యంగా అబ్బాయిల్లో ఈ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. నిజానికి.. మన రోజువారీ ఆహార అలవాట్లు ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని నిపుణులు అంటున్నారు. అంతేకాదు వృద్ధాప్యానికి కూడా ఈ అలవాట్లే కారణమవుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన రోజువారీ ఆహార అలవాట్లు ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అంతేకాదు వృద్ధాప్యానికి కారణమవుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఏమి తింటారు అనే దాని నుంచి స్ట్రెస్ని ఎలా ఎదుర్కొంటారు అనే దాని వరకు.. అన్ని అంశాలు మీ వయస్సు ఎంత వేగంగా క్షీణిస్తుందో నిర్ణయించగలవట. అలాగే ఈ అలవాట్లు దీర్ఘకాలిక ఆరోగ్యంపై కూడా పెద్ద ప్రభావాన్ని చూపుతుందని చెబుతున్నారు.ధూమపానం: వృద్ధాప్య ప్రక్రియను వేగవంతం చేసే విషయంలో ధూమపానం అత్యంత హానికరమైన అలవాట్లలో ఒకటి. ఇది చర్మం స్థితిస్థాపకతను దెబ్బతీస్తుంది. ఇది రక్త ప్రవాహాన్ని తగ్గిస్తుంది. ముడతలు, నిస్తేజమైన చర్మానికి దారితీస్తుంది. ఇది కాలేయంతో సహా మొత్తం శరీర ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది.మద్యం సేవించడం: అధికంగా మద్యం సేవించడం వల్ల వృద్ధాప్య సంకేతాలు కనిపిస్తాయి. మద్యం చర్మాన్ని డిహైడ్రేట్ చేస్తుంది. వాపుకు కారణమవుతుంది. అధికంగా మద్యం సేవించడం వల్ల కాలక్రమేణా కాలేయ పనితీరు దెబ్బతింటుంది. అధిక వేడి: విటమిన్ డి కోసం సూర్యరశ్మి చాలా అవసరం.అయినప్పటికీ..ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య సూర్యరశ్మిని నివారించడం మంచిది. ఎందుకంటే ఇది చర్మం వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తుంది. సన్ స్క్రీన్ ఉపయోగించకపోతే, చర్మాన్ని సూర్యరశ్మి నుంచి కాపాడుకోవడానికి రక్షణ దుస్తులు ధరించకపోతే సూర్యరశ్మి వల్ల మచ్చలు, సన్నని గీతలు, ముడతలు చర్మంపై ఏర్పడి వృద్ధాప్య ప్రక్రియను వేగవంతం చేస్తాయి.దీర్ఘకాలిక నిర్జలీకరణం: సరైన హైడ్రేషన్.. అంటే తగినంత నీరు తాగకపోతే డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి. తగినంత నీరు త్రాగకపోవడం వల్ల చర్మం పొడిబారి, పొలుసులుగా మారి నిర్జీవంగా కనిపిస్తుంది.ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర తీసుకోవడం: చక్కెర, ప్రాసెస్ చేసిన ఆహారాలు జీవక్రియను ప్రభావితం చేయడమే కాకుండా చర్మ సమస్యలు, వాపుకు కూడా కారణమవుతాయి. ఇది చర్మం జీవం కోల్పోవడం, ముడతలు వంటి వృద్ధాప్య అకాల సంకేతాలకు దారితీస్తుంది. ఒత్తిడి: వృద్ధాప్యానికి ఒత్తిడి ప్రధాన కారణం. దీర్ఘకాలిక ఒత్తిడి హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. నిద్రను ప్రభావితం చేస్తుంది. ముఖంపై మచ్చలు లేదా కళ్ళ కింద నల్లటి వలయాలకు దారితీస్తుంది. ఒత్తిడిని నిర్వహించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ''భ్రమరి ప్రాణాయామం'' చేయడం మంచి మార్గం.

## ఉదయాన్నే ఈ తెల్లటి రసం తాగి చూడండి..



ప్రతి రోజు ఉదయం ఒక గ్లాసు తెల్ల గుమ్మడికాయ రసం తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. చాలా మంది ఉదయాన్నే కాఫీ, టీ తాగుతారు. వాటికి బదులు ఈ సహజ రసం తీసుకుంటే శరీరానికి మేలు చేస్తుంది. మనసుకు ప్రశాంతతను ఇస్తుంది. తెల్ల గుమ్మడికాయలో చాలా పోషకాలు ఉంటాయి. ఇవి నరాలకు శక్తిని ఇస్తాయి. మెదడును ప్రశాంతంగా ఉంచడంలో సహాయపడుతాయి. దాంతో ఉదయాన్నే ఈ రసం తాగితే ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన లేకుండా రోజంతా ఉత్సాహంగా ఉంటారు. ఈ రసం మూత్రపిండాలకు ఎంతో మేలు చేస్తుంది. మూత్రంలో వచ్చే ఇన్ ఫెక్షన్లు, మూత్రంలో రక్తం రావడం, పైల్స్ వల్ల రక్తం పోవడం లాంటి సమస్యలను తగ్గిస్తుంది. తెల్ల గుమ్మడికాయ రసం చల్లగా ఉంటుంది. శరీరాన్ని ప్రశాంతంగా ఉంచుతుంది. అల్సర్ తో బాధపడేవారు తెల్ల గుమ్మడికాయ రసాన్ని తేనెతో కలిపి ఉదయం తాగితే కడుపు లోపల గాయాలు త్వరగా తగ్గుతాయి. కడుపులోని పురుగులను బయటకు పంపిస్తుంది. కొత్త ఇన్ ఫెక్షన్లు రాకుండా ఆపుతుంది.బరువు తగ్గాలని అనుకునే వారికి ఇది బాగా ఉపయోగపడుతుంది. రోజూ ఉదయం ఈ రసం తాగడం వల్ల శరీరంలోని అదనపు నీరు బయటకు పోతుంది. ఇది బరువు తగ్గించడమే కాకుండా.. శరీరాన్ని తేలికగా, శక్తివంతంగా ఉంచుతుంది. శరీరంలో వేడి ఎక్కువగా ఉన్నవారికి కూడా ఇది చాలా మంచిది. ఈ రసం తాగితే శరీరం చల్లబడుతుంది. తేమగా మారుతుంది. వేసవిలో వేడి సమస్యలతో బాధపడే వారికి ఇది మంచి పరిష్కారం.తెల్ల గుమ్మడికాయ రసాన్ని తేనెతో కలిపి ఉదయం, సాయంత్రం తాగితే రక్తం శుభ్రపడుతుంది. ఇది శరీరం లోపల అవయవాలకు సాయపడుతుంది. రక్తం కారడాన్ని నియంత్రించడంలో కూడా తోడ్పడుతుంది. ఈ గుమ్మడికాయలో విటమిన్ బి, సి, కాల్షియం, పొటాషియం, ఫాస్ఫరస్, ఫైబర్, ఐరన్, నీరు ఎక్కువగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి అవసరమైన ముఖ్యమైన పదార్థాలు. ప్రతి ఉదయం ఒక గ్లాసు తెల్ల గుమ్మడికాయ జ్యూస్ తాగడం మన శరీరానికి, మనసుకు చాలా మంచిది. ఇది ఒక చిన్న అలవాటు. కానీ దీని వల్ల చాలా గొప్ప ఫలితాలు ఉంటాయి.

## జ్వరానికి అసలు కారణం ఏంటి..?



మన శరీరానికి చాలా రకాల ఇన్ ఫెక్షన్లు వస్తాయి. వాటిలో ముఖ్యంగా వైరస్ లు, బ్యాక్టీరియా వల్ల వచ్చేవి ఎక్కువగా ఉంటాయి. ఒక వ్యక్తిని పరీక్ష చేసిన తర్వాత డాక్టర్ ఇది వైరల్ ఫీవర్ అని చెప్పడం మనం తరచూ వింటాం. కానీ అది వైరస్ వల్ల వచ్చిందని ఎలా అర్థం చేసుకోవాలి..? బ్యాక్టీరియా వల్ల వచ్చిందా లేదా వైరస్ వల్ల వచ్చిందా అని ఎలా తెలుసుకోవాలి..? ఈ రెండిరటి మధ్య తేడాలు తెలుసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. వైరస్ లు, బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్లు ఈ రెండు జబ్బులు సూక్ష్మజీవుల వల్ల వస్తాయి. కానీ అవి శరీరంపై పని చేసే విధానం వేరుగా ఉంటుంది. బ్యాక్టీరియా అనేది సొంతంగా బతకగల ఒకే కణం జీవి. కొన్ని రకాల బ్యాక్టీరియా శరీరానికి హానికరం కావు. కానీ కొన్ని రకాల బ్యాక్టీరియా జబ్బులు కలిగిస్తాయి. ఉదాహరణకు టీబీ (ట్యూబర్క్యులోసిస్), యూరినరీ ట్రాక్ట్ ఇన్ ఫెక్షన్లు, గొంతు నొప్పి లాంటివి ఈ రకానికి చెందుతాయి. ఇవి యాంటీబయోటిక్ మందులతో నయం అవుతాయి. వైరస్ లు చాలా చిన్న జీవులు. ఇవి శరీరంలోకి వెళ్ళిన తర్వాత మంచి కణాలను ఆక్రమించి పెరుగుతాయి. వాటి వల్ల జలుబు, దగ్గు, జ్వరం, కోవిడ్ లాంటి జబ్బులు వస్తాయి. వైరల్ ఇన్ ఫెక్షన్ కు యాంటీబయోటిక్స్ పని చేయవు. వైరల్, బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్లకు కొన్ని లక్షణాలు ఒకేలా కనిపించవచ్చు. ఉదాహరణకు జ్వరం, గొంతు నొప్పి, అలసట, ఒళ్ళు నొప్పులు రెండిరటిలోనూ రావచ్చు. కానీ వైరల్ ఇన్ ఫెక్షన్లు సాధారణంగా నెమ్మదిగా వస్తూ 5 నుంచి 10 రోజుల్లో తగ్గిపోతాయి. అయితే బ్యాక్టీరియల్ ఇన్ ఫెక్షన్లు రోజురోజుకూ తీవ్రంగా మారతాయి. వాటిని వదిలేస్తే ఇతర శరీర భాగాలకు వ్యాపించే ప్రమాదం ఉంటుంది.చాలా సార్లు డాక్టర్లు లక్షణాలను చూసి చెబుతారు. అయితే కచ్చితంగా తెలుసుకోవాలంటే రక్త పరీక్ష, మూత్ర పరీక్ష లాంటివి అవసరం. కొన్నిసార్లు గొంతు స్రావాన్ని కూడా చూడాలి. కొన్ని వైరల్ జబ్బులు పొక్కులు లాగా కనిపిస్తాయి.. ఉదాహరణకు ఆటలమ్మ, అమ్మవారు లాంటివి. కానీ కొన్నింటిని గుర్తించడానికి టెస్టులు అవసరం.. ఉదాహరణకు కోవిడ్, హెపటైటిస్. చికిత్స పూర్తిగా జబ్బుకు కారణాన్ని బట్టి నిర్ణయించాలి. వైరస్ వల్ల వచ్చిన ఇన్ ఫెక్షన్ లకు ఎక్కువగా విశ్రాంతి, ద్రవ పదార్థాలు తీసుకోవడం, కొన్ని ఉపశమనం ఇచ్చే మందులు వాడటమే చేస్తారు. బ్యాక్టీరియల్ ఇన్ ఫెక్షన్లు అయితే డాక్టర్ సూచన మేరకు యాంటీబయోటిక్స్ తీసుకోవాలి. కానీ వాటిని అనవసరంగా వాడకూడదు. అది రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది. అలాగే జాగ్రత్తలు తీసుకోవడం వల్ల జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ఈ రెండు రకాల జబ్బులను కొన్ని సాధారణ జాగ్రత్తలతో ఆపవచ్చు. జబ్బుతో ఉన్నవారికి దూరంగా ఉండడం.గోరువెచ్చని నీళ్లు తాగడం.చేతులు కడగకుండా ముఖాన్ని తాకకూడదు. మాస్క్ వాడటం, శుభ్రత పాటించడం ముఖ్యమైనవి. వైరల్, బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్ల లక్షణాలు కొంతవరకు ఒకేలా కనిపించినా.. చికిత్స పూర్తిగా వేరుగా ఉంటుంది. సరైన పరీక్షల ద్వారానే సరైన వైద్యం అందుతుంది. అందుకే మనం జాగ్రత్తగా ఉండి.. ఏ లక్షణాలు కనిపించినా డాక్టర్లను కలిసి కారణాన్ని కచ్చితంగా తెలుసుకొని చికిత్స తీసుకోవాలి.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# కేంద్రం నుంచి భారీ నిధుల ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)



ఈ నూట అరవై కిలోమీటర్ల మార్గం పూర్తి అయితే నగర పరిసర రవాణాకు పెద్ద ఊరట లభిస్తుంది. మహబూబ్ నగర్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు ఉన్న రహదారి విస్తరణకు రెండువేల ఆరు వందల అరవై రెండు కోట్లు, జగిత్యాల నుంచి మంచిర్యాల్ మార్గానికి రెండువేల ఐదు వందల యాభై కోట్లు, అర్మూర్ నుంచి జగిత్యాల రహదారికి రెండువేల మూడు వందల ముప్పై ఎనిమిది కోట్లు, జగిత్యాల నుంచి కరీంనగర్ మార్గానికి రెండువేల మూడు వందల ఎనభై నాలుగు కోట్లు కేటాయించారు.

**రవాణా రంగానికి కొత్త శకం ప్రారంభం**

ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే రాష్ట్ర రవాణా వ్యవస్థకు కొత్త జీవం లభిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టూ రహదారులు విస్తరించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అంచనా. పరిశ్రమలు, వ్యవసాయం, పర్యాటకం వంటి రంగాలకు రవాణా సౌకర్యాలు మరింత చేరువవుతాయని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రజలకు ఈ ప్రాజెక్టులు దీర్ఘకాలిక లాభాలు చేకూర్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాష్ట్ర అభివృద్ధిలో జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమైంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు రవాణా సులభతరం కావడం వల్ల వ్యవసాయ ఉత్పత్తులు వేగంగా మార్కెట్లకు చేరే అవకాశం ఉంటుంది. రైతులు తమ పంటలను సమయానికి విక్రయించుకోవడానికి ఈ రహదారులు ప్రధాన మార్గాలుగా మారవచ్చు. సరుకు రవాణా ఖర్చులు తగ్గటం వల్ల రైతులకు అదనపు లాభం చేకూరే అవకాశం ఉంటుంది. పర్యాటక రంగానికి కూడా ఈ రహదారుల నిర్మాణం కొత్త అవకాశాలు తెరుస్తుందని అంచనా. జిల్లాల మధ్య రాకపోకలు మెరుగుపడితే పర్యాటక ప్రాంతాలకు చేరుకోవడం మరింత సులభతరం అవుతుంది. కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల్ వంటి ప్రాంతాల్లో ఉన్న సహజ, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలు మరింత మంది సందర్శకులను ఆకర్షించే అవకాశం ఉంది.

నిర్మాణ రంగానికి ఈ భారీ ప్రాజెక్టులు ఉపాధి అవకాశాలను తీసుకొస్తాయి. వేలాదిమంది కార్మికులకు ఈ పనులు ఉపాధి మార్గాలను అందిస్తాయని అంచనా. స్థానిక కాంట్రాక్టర్‌లు, నిర్మాణ సామగ్రి సరఫరాదారులకు కూడా ఈ ప్రాజెక్టులు ఆర్థిక లాభాలను అందిస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న వ్యాపారాలకు కూడా వేగం చేరుతుంది. ప్రభుత్వ విభాగాలు, నిర్మాణ సంస్థలు సమన్వయంతో పని చేస్తే ఈ ప్రాజెక్టులు నిర్ణీత గడువుల్లో పూర్తి అయ్యే అవకాశం ఉంటుంది. నాణ్యతపై దృష్టి సారిస్తే రహదారులు దీర్ఘకాలం పాటు ప్రజలకు ఉపయుక్తం అవుతాయి. అభివృద్ధి పనుల ద్వారా రాష్ట్రానికి కొత్త రవాణా దశ ప్రారంభమవుతుందని ప్రజల్లో ఆశాభావం వ్యక్తమవుతోంది.

# కెనడాతో సంబంధాల బలోపేతంపై చర్చలు

**వాణిజ్యం నుంచి సాంకేతికత వరకు**



భారత ప్రతినిధి బృందం కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్‌ను ఆహ్వానిస్తూ కీలక చర్చలు జరిపింది. ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు, సాంకేతిక రంగంలో భాగస్వామ్యం, శక్తి వనరుల మార్పిడి, వ్యవసాయ సహకారం, ప్రజల మధ్య అనుబంధాన్ని మెరుగుపరచే అంశాలపై విస్తృతంగా చర్చించుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడిరచాయి. కెనడాతో ఉన్న సంబంధాలను మరింత బలోపేతం చేసి పరస్పరాభివృద్ధికి దారితీసే విధంగా అనేక ప్రతిపాదనలు చర్చకు వచ్చినట్లు తెలిసింది. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, శుభ్ర శక్తి ప్రాజెక్టులు, వ్యవసాయ రంగంలో నూతన విధానాలపై సహకారం, ఇరు దేశాల ప్రజల మధ్య విద్యా అవకాశాలు, ఉపాధి మార్పిడి వంటి అంశాలు అందులో ఉన్నాయి. ఈ సమావేశం ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త దిశను చూపుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య రంగంలో భారత్ వేగంగా ఎదుగుతున్న దేశంగా నిలుస్తుండగా, కెనడా పెట్టుబడులకు కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయని భారత ప్రతినిధులు సూచించినట్లు సమాచారం. ముఖ్యంగా ఐటి, కృత్రిమ మేధస్సు, డిజిటల్ సేవలు, స్టార్టప్ రంగాల్లో భాగస్వామ్యం పెరిగితే ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు లాభం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు, ఆధునిక పంట సాంకేతికత, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ విధానాలపై కలిసి పనిచేయాలన్న సంస్కరణ ప్రతిపాదనలు కూడా చర్చించబడ్డాయి. ప్రజల మధ్య అనుబంధాన్ని బలపర్చడానికి విద్యా మార్పిడి అవకాశాలు, విద్యార్థుల కోసం సులభ వీసా విధానం, ఉద్యోగ రంగంలో కొత్త అవకాశాలపై కూడా ఇరుపక్షాలు దృష్టి సారించాయి. భారతీయ కమ్యూనిటీ కెనడాలో కీలక పాత్ర పోషిస్తోందని, ఈ సామాజిక వంతెనను మరింత బలపరిచే మార్గాలపై చర్చ సాగింది. ఇలాంటి చర్చలు కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, భవిష్యత్ తరాలకు అభివృద్ధి దిశగా దోహదపడతాయని భావిస్తున్నారు.

# పాకిస్థాన్ లాహోర్‌లో హింసాత్మక ఉద్రిక్తతలు

- లాహోర్ రణరంగం- టీఎల్‌పీ నిరసన హింసాత్మకం
- పోలీస్ అధికారితో పాటు పలు నిరసనకారుల మృతి, పరిస్థితి ఉత్కంఠ
- సాద్ రిజ్వీ తీవ్ర గాయాలు.. పాకిస్థాన్‌లో పరిస్థితి నియంత్రణలో లేదని ఆందోళన





పాకిస్థాన్‌లో మరోసారి హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి. లాహోర్ నగరంలో టీఎల్‌పీ (తెహ్రీక్ ఎ లబ్బైక్ పాకిస్థాన్) పార్టీ చేపట్టిన నిరసన ర్యాలీ అదుపు తప్పి రణరంగాన్ని తలపించింది. ఈ ఘర్షణల్లో ఒక పోలీస్ అధికారి ప్రాణాలు కోల్పోగా, పలు నిరసనకారులు కూడా మృతి చెందినట్లు అక్కడి అధికారులు వెల్లడిరచారు. కాల్పులు, రాళ్ల దాడులు, బాణాసంచా పేలుళ్లతో నగరం మొత్తం గందరగోళానికి గురైంది.

ఇజ్రాయెల్ చర్యలను ఖండిస్తూ, పాలస్తీనాకు మద్దతుగా అమెరికా రాయబార కార్యాలయం వైపు లాంగ్ మార్చ్‌గా టీఎల్‌పీ మద్దతుదారులు బయలుదేరారు. ఇస్లామాబాద్ వైపు సాగుతున్న ర్యాలీని ఆపేందుకు పోలీసులు రోడ్లను కంటైనర్లతో మూసివేశారు. వాటిని తొలగించాలని ప్రయత్నించిన ఆందోళనకారులు మరియు భద్రతా బలగాల మధ్య వాగ్వాదం మొదలై కొద్ది సేపటికే కాల్పుల వరకు దారితీసింది. పంజాబ్ పోలీస్ అధికారి ఉస్మాన్ అన్వర్ వివరాల ప్రకారం, నిరసనకారులు ముందుగా ఆయుధాలతో దాడికి దిగారని, ఒక సీనియర్ పోలీస్ అధికారి అక్కడికక్కడే మృతి చెందారని వెల్లడిరచారు. ఇదే విషయంపై టీఎల్‌పీ నాయకత్వం మాత్రం భిన్నంగా ఆరోపించింది. తమ మద్దతుదారులపై పోలీసులే విచక్షణారహితంగా కాల్పులు జరిపారని, ఎన్నోమంది ప్రాణాలు కోల్పోయారని పార్టీ ఆరోపించింది. ఈ ఘర్షణల్లో టీఎల్‌పీ చీఫ్ సాద్ రిజ్వీ కూడా బుల్లెట్ గాయాలతో తీవ్రంగా గాయపడ్డారని, ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉందని పార్టీ ప్రకటనలో పేర్కొంది. కాల్పులు ఆపాలని భద్రతా సిబ్బందిని కోరుతూ రిజ్వీ విడుదల చేసిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ వీడియో సమయంలో కూడా కాల్పుల శబ్దాలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. లాహోర్‌లోని అనేక రహదారులపై నిరసనకారులు మంటలు పెట్టారు. వాహనాలు దగ్ధమయ్యాయి. పోలీసుల అదుపు చర్యల్లో ఇప్పటికే వంద మందికి పైగా నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. నగరంలోని ప్రధాన కమ్యూనికేషన్ మార్గాలు నిలిచిపోయాయి. ప్రజలు ఇళ్ల నుంచే బయటకు రావడానికి భయపడుతున్నారు. ఆసుపత్రుల్లో గాయపడిన వారితో హడావుడి వాతావరణం నెలకొంది. గాజా ఘర్షణలు తగ్గుముఖం పడుతున్న సమయంలో టీఎల్‌పీ ఇలా హింసకు దిగడం అర్థం కావడం లేదని పాకిస్థాన్ ఉప అంతర్గత వ్యవహారాల మంత్రి తలాల్ చౌదరి తెలిపారు. రాజకీయ పార్టీలు ఇలాంటి ఉద్రిక్తతలను రెచ్చగొట్టకూడదని ఆయన హెచ్చరించారు. లాహోర్‌లో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉండటంతో అదనపు బలగాలు మోహరించబడ్డాయి. ప్రజలు బయటకు రాకుండా ప్రభుత్వ యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది.

# రాజస్థాన్‌లో భారీ పెట్టుబడుల దిశగా అడుగులు




అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభం రాజస్థాన్ రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహానికి దారితీసే కీలక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరై నాలుగు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి ప్రతిపాదనలకు సంబంధించిన గ్రౌండ్ బ్రేకింగ్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అదే విధంగా రూ.9,315 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపనలు నిర్వహించారు. కొత్త క్రిమినల్ చట్టాలకు సంబంధించిన ప్రత్యేక ప్రదర్శనను కూడా అమిత్ షా ప్రారంభించారు. రాష్ట్రంలో పారిశ్రామికీకరణను వేగవంతం చేసి ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా ఈ కార్యక్రమాలు మైలురాయిగా భావిస్తున్నారు. పెట్టుబడులు అమలులోకి వస్తే రాజస్థాన్ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఎత్తున లాభం చేకూరే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# పశ్చిమ బెంగాల్ వరదలకు భూటాన్ కారణమని మమతా ఆరోపణ

**నష్టపరిహారం డిమాండ్**

పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన వరదలపై రాజకీయ ఉద్రిక్తత చెలరేగింది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేస్తూ, పొరుగు దేశమైన భూటాన్ నుంచి ఆకస్మికంగా విడుదలైన నీటి ప్రవాహమే తమ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిందని ఆరోపించారు. రాష్ట్రం ఎదుర్కొన్న భారీ నష్టానికి భూటాన్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యత ఉందని ఆమె స్పష్టం చేశారు. జల్‌పాయిగుడీ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన తర్వాత మమతా ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలు కష్టాల్లో ఉన్న ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహాయాన్ని అందించలేదని మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. సహాయక చర్యలు, పునరావాస పనులు అన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా నిర్వహిస్తోందని, కేంద్రం నుంచి కేవలం హామీలే వచ్చాయని ఆమె మండిపడ్డారు. భారత్‌భూటాన్ మధ్య నదీ నిర్వహణ వ్యవస్థపై ఎన్నోసార్లు చర్చలు జరిపినా, పశ్చిమ బెంగాల్‌కు ఎందుకు ప్రాతినిధ్యం ఇవ్వడం లేదని ఆమె ప్రశ్నించారు. వరదల వల్ల ఇప్పటివరకు 32 మంది ప్రాణాలు కోల్పోగా, వేలాది కుటుంబాలు గృహరహితులయ్యాయి. కొండచరియలు విరిగిపడటంతో అనేక గ్రామాలు పూర్తిగా కనుమరుగయ్యాయి. సహాయక బృందాలు రంగంలోకి దిగినా, ఇంకా పలుచోట్ల పరిస్థితి విషమంగానే ఉందని అధికారులు చెబుతున్నారు. డార్జిలింగ్, జల్‌పాయిగుడీతో పాటు సరిహద్దు ప్రాంతాలన్నీ నీట మునిగిపోయాయి. నేపాల్, భూటాన్‌లలో కురిసిన భారీ వర్షాలు కూడా ఈ ప్రళయానికి కారణమయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఒక సమీక్షా సమావేశాన్ని నిర్వహించేందుకు సిద్ధమైందని, అక్టోబర్ 16న జరిగే ఆ సమావేశానికి రాష్ట్ర అధికారులు హాజరవుతారని మమతా బెనర్జీ వెల్లడిరచారు. వరదల నుండి బయటపడటానికి అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ సమన్వయం అవసరమని, సహకారం లేని పక్షంలో ఇటువంటివి మళ్లీ పునరావృతం కావచ్చని ఆమె హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌లో వరద ప్రభావిత ప్రాంతాలను మమతా ఇది రెండోసారి పర్యటించడం విశేషం.

# స్కూల్‌లో దాక్కున్న దుర్మార్గం

- టాయిలెట్‌లో బాలికపై లైంగిక దాడి
- స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగింపు



రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో జరిగిన ఈ దారుణ సంఘటన ప్రజలను కలచివేసింది. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం సమయంలో ఒక మధ్యవయస్కుడు గోడ దూకి లోపలకు ప్రవేశించాడు. అక్కడ ఎవరికీ కనిపించకుండా ఉండేందుకు అతడు నేరుగా స్కూల్ పరిసరాల్లోని టాయిలెట్‌లో దాక్కున్నాడు. కొద్దిసేపటి తర్వాత టాయిలెట్‌కు వచ్చిన ఏడేళ్ల చిన్నారి బాలికపై ఆకస్మికంగా దాడి చేసి లైంగిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆకస్మిక దాడితో భయపడిన బాలిక ప్రాణం తోడూ కేకలు వేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. బాలిక అరుపులు విన్న స్కూల్ సిబ్బంది, అక్కడ ఉన్న ఇతర విద్యార్థులు ఆ దిశగా పరుగెత్తారు. తమపై ప్రమాదం రావచ్చనే భయంతో నిందితుడు స్కూల్ గోడ దూకి పారిపోవడానికి యత్నించాడు. అయితే స్థానికులు, సిబ్బంది వెంటపడి అతడిని పట్టుకున్నారు. అదే సమయంలో టీచర్లు ఘటనను తెలుసుకుని వెంటనే బాలికను సురక్షిత స్థలానికి మార్చి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేయడంతో, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వ్యక్తి వయసు 35 ఏళ్లు అని అధికారులు తెలిపారు. బాలికపై వైద్య పరీక్షలు నిర్వహించగా, దాడి జరిగినట్టు నిర్ధారణ అయినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడిరచాయి. ప్రస్తుతం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. ఈ ఘోర ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల భద్రతపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. స్కూల్‌లకు భద్రతా గార్డులు, సీసీ కెమెరాలు, గేట్ల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు తప్పనిసరి చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. చిన్నారుల భద్రతపై ప్రభుత్వమే ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టాలని సామాజిక వర్గాలు కోరుతున్నాయి. ఇలాంటి సంఘటనలు తరచూ ఎదురవుతుండటంతో, ‘‘స్కూల్ అనేది చదువు చెప్పే స్థలం మాత్రమే కాదు, పిల్లలు భద్రంగా ఉండాల్సిన ప్రదేశం కూడా’’ అనే ప్రశ్న మరోసారి ప్రజల్లో ప్రతిధ్వనిస్తోంది.

# అయోధ్యలో చిన్న వ్యాపారులపై అమానుష ప్రవర్తన

**కాంగ్రెస్ విమర్శ**



అయోధ్యలో స్థానిక మున్సిపల్ అధికారులు చిన్న వ్యాపారులైన తెప్పచేలు, చిల్లర విక్రేతలపై చేసిన ప్రవర్తన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ పార్టీ ఆరోపణల ప్రకారం, మున్సిపల్ సిబ్బంది వారిని బెదిరించి, ఎండలో నిలబెట్టి, బలవంతంగా ఉరక బైఠక్ చేయించి అవమానపరిచారని తెలిపింది. ఈ ఘటనను కాంగ్రెస్ ‘తాలిబానీ తీరుతో వ్యవహరించడం’గా అభివర్ణించింది. పార్టీ విమర్శిస్తూ, పెద్ద వ్యాపారులకు ఎర్ర తివాచీలు పరిచి ఆత్మీయంగా ఆహ్వానిస్తారు, కానీ జీవనాధారం కోసం పోరాడే చిన్న వ్యాపారుల గౌరవాన్ని మాత్రం అడుగంటిస్తున్నారని మండిపడిరది. ప్రజల ఎన్నికలతో వచ్చిన ప్రభుత్వాలు బలహీన వర్గాల హక్కులను కాపాడాల్సింది పోయి, ఇలా హింసాత్మకంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థపై మచ్చవేసే చర్యగా అభివర్ణించింది.

ఈ ఘటనపై స్థానిక ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. జనజీవనానికి దగ్గరగా ఉండే చిన్న వ్యాపారులను ఇలాగే అవమానించడం కేవలం ఆ వ్యక్తులనే కాదు, వారి కుటుంబాల గౌరవాన్ని కూడా దెబ్బతీసే చర్యగా చూస్తున్నారు. ఇప్పుడు ఈ వ్యవహారంపై రాజకీయ వాదోపవాదాలు రేగాయి.

ఈ సంఘటన వెలుగులోకి రావడంతో సోషల్ మీడియాలో కూడా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ‘అయోధ్య అనేది భక్తి, దర్మానికి ప్రతీక’ అని చెప్పుకునే చోట ఇలాంటి క్రూర వైఖరి ఎలా చోటుచేసుకుందనే ప్రశ్నలు స్తున్నాయి. మతపరమైన ఆరాధన స్థలం మాత్రమే కాకుండా, అది మానవత్వానికి నిలయంగా ఉండాలని ప్రజలు గుర్తుచేస్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఏమి స్పందిస్తుందో, బాధ్యులపై ఏ చర్యలు తీసుకుంటుందో చూడాల్సి ఉంది. చిన్న వ్యాపారుల గళం వినిపించే వరకు ఈ అంశంపై పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస నేతలు హెచ్చరిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు నిశ్శబ్దంగా ఉండకుండా, ఇలాంటి సంఘటనలపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని సామాజిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in